కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ అంకితం

ఘనంగా 106వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బెలగాం : దేశంలోని అతి పురాతన కార్మిక సంఘాలలో ఒకటైన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటీయుసి) 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పార్వతీపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎఐటీయుసి చరిత్రను, కార్మిక ఉద్యమంలో దాని ప్రాధాన్యతను వివరించారు. ఈసందర్భంగా ఆర్వీఎస్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కార్మికుల హక్కులు, వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలను కాపాడడంలో ఎఐటీయుసి పోషించిన పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

కార్మిక హక్కులపై నిరంతర పోరాటం : ఎఐటీయుసి ఆవిర్భావం 1920లో బాంబే (ప్రస్తుతం ముంబై)లో జరిగిందని, అప్పటి నుండి భారతదేశంలోని కార్మిక ఉద్యమానికి అది ప్రధాన బలమని, కేవలం పారిశ్రామిక వేతనాలకే కాకుండా, కార్మికులకు గౌరవప్రదమైన జీవనవిధానం కల్పించాలనే దిశగా ఎఐటీయుసి నిరంతర పోరాటం చేస్తూ వస్తోందని కుమార్ అన్నారు."ప్రభుత్వాలు కార్మిక చట్టాలను బలహీనపరచే విధానాలు అవలంబిస్తున్నాయని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధానం వలన కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనిపై ఎఐటీయుసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని" హెచ్చరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఎఐటీయుసి పాత్ర : పార్వతీపురం ప్రాంతంలో పబ్లిక్ సర్వీస్, రవాణా, కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కుమార్ ప్రస్తావిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య సిబ్బందికి తగిన వేతనాలు, సురక్షిత పరికరాలు అందించడం లేదని విమర్శించారు. అలాగే"నూతన కార్మిక కోడ్‌లను అమలు చేసే క్రమంలో కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం ఆందోళన కలిగిస్తోందని, ఎఐటీయుసి ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని విస్తరిస్తుందని" ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ ఎఐటీయుసి స్థాపకులు లాలా లజపతిరాయ్, జవహర్ లాల్ నెహ్రూ, ఎస్.ఎ డాంజీ, ఎన్.ఎం. జోషిలు రూపొం దించిన స్ఫూర్తిని స్మరించారు. వారు సమాజంలో సమానత్వం, కార్మిక గౌరవం కోసం చేసిన త్యాగాలను గుర్తుచేశారు. కార్యక్రమం చివరలో పేద కార్మిక కుటుంబాలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేసి, ఐక్యత నినాదాలతో కార్యక్రమం ముగించారు.

విశ్లేషణాత్మక దృక్కోణం : ఇప్పటి పరిస్థితుల్లో ఎఐటీయుసి వంటి సంస్థలు కార్మికులకు కేవలం ఉద్యమ శక్తిగా కాకుండా, సామాజిక రక్షణ వలయంగా కూడా మారుతున్నాయని, నిరుద్యోగం, తాత్కాలిక నియామకాలు, వేతన అసమానతలు వంటి సమస్యలు విస్తరిస్తున్న తరుణంలో ఎఐటీయుసి పాత్ర మరింత కీలకం అవుతోందని, సమగ్రంగా చూస్తే పార్వతీపురం ఎఐటీయుసి యూనిట్ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక జ్ఞాపక దినం మాత్రమే కాకుండా కొత్త ఉత్సాహం, కొత్త పోరాట దిశకు నాంది పలికే వేదికగా మార్చిందని కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయుసి సభ్యులు కార్మికులు, ఉద్యోగులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ఆపరేషన్ వారి ఆదేశాల మేరకు11కె.వి కొత్తవలస ఫీడర్ & 11కె. వి గోపాలదాస్ ఫీడర్, ఈ ఫీడర్ పై ఉన్నటువంటి వీధులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునని ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.డి.ఎస్ ఎస్ స్కీం వర్క్‌లో భాగంగా కొత్త లైన్లు పనులు జరుగుతాయని దీనివలన ఇందిరా కాలనీ, గంట వీధి, చిన్న మాదిగ వీధి, నిర్మల కాలనీ, దేవాంగుల వారి, వీధి బంధం వారి వీధి, టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు, బరాటం వీధి, కంకటి వీధి, నెయ్యిల వీధి, బోటు వీధి, పాత బస్టాండ్, దంగిడి వీధి, అమ్మిగారి కోనేరు, ఎస్ ఎన్ ఎం నగర్, దుర్గ గుడి రోడ్డు, తూర్పు వీధి, కాకర్ల వీధి, గడి వీధి, కొత్త వీధి, రాయగడ రోడ్, వెంకటేశ్వర కాలనీ, గాసి వీధి, పరమేశ్వరి నగర్, జట్టాశ్రమం, సూర్యా పీఠం వరకు మరియు కొత్తవలస మెయిన్ రోడ్, మణికంఠ కాలనీ, సాయిరాం కాలనీ నవీరి & గిజబ కాలనీ ఏరియా వరుకు మొత్తం విద్యుత్ ఉండదు. కావున పురప్రజలు అంతరాయానికి సహకరించాలని పట్టణ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

నష్టపోయిన పంటలను కూటమి నాయకులు పరిశీలన

విశాలాంధ్ర-వీరఘట్టం : మెంథా తుఫాన్ ప్రభావం కారణంగా వీరఘట్టం టౌన్ పరిసర ప్రాంతంలోగల కొట్టుగుమ్మడ గెడగాం రహదారిలో గల కేబేజీ పంటపొలాలు తీవ్రంగా నష్టపోవడంతో అధికారులు నాయుకులు వెళ్ళి పంట పొలాలు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ మీయొక్క నష్టపోయిన కేబేజి భూముల నష్టం గురుంచి స్థానిక నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ దృష్టిలో పెడతామని కచ్చితంగా మీకు జరిగిన నష్టాన్నికి మన ఎమ్మెల్యే జయకృష్ణ న్యాయం చేస్తారు ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల టీడీపీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, టౌన్ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బళ్లా హరిబాబు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, మాజీ సొసైటీ చైర్మన్, గొర్లి గౌరు నాయుడు, నీటి సంగం అధ్యక్షులు చింత ఉమా మహేశ్వర్ రావు, టౌన్ కూటమి నాయుకులు చూక్క శ్రీనివాస్, బగ్గాపు దావీద్, మరియు మండల కూటమి నాయుకులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లో రీసైక్లింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్థాన్ని రీసైక్లింగ్ చేసే యూనిట్లను శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను సంపదగా మార్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. తరుణ్ ఏజెన్సీ చెత్తను రీసైక్లింగ్ చేసే చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. దశలవారీగా చెత్తనంతటిని రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని దశాబ్దాలుగా దుర్గంధ భరితంగా ఉండే ఈ ప్రాంతం పచ్చని వనముగా తయారు చేసే ప్రణాళిక సిద్ధం చేశామని ఎమ్మెల్యే వివరించారు. చెత్త అంతటినీ రీసైక్లింగ్ చేసిన తర్వాత అక్కడ మొక్కలు తదితర వాటిని పెంచి సుందరమైన వనంగా తీర్చిదిద్దుతామన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య త్వరలోనే పూర్తిగా పోతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏదైనా మాట ఇచ్చిందంటే దానిని చేసి చూపుతుందని మరోసారి రుజువు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్తి, కూరగాయల పంట నష్టాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్వతీపురం, కొమరాడ మండల ప్రాంతాలలో గల జీఎంఆర్సీ గ్రామాలైన నిమ్మలపాడు, బెతలపాడు, బట్టలభద్ర, దళాయిపేట, గుంప, రాయపురం గ్రామాల్లో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. ఉపేంద్ర, నాయకులు దత్తి పురుషోత్తంతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బంటు దాసు మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పత్తి చాలా విస్తీర్ణంగా రైతులు వేయడం జరిగిందని, సుమారు మూడు, నాలుగు వందల ఎకరాల వరకు ఉంటుందని తెలిపారు. ఈ పత్తిని వెంటనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ వాళ్లు రంగుమారినా, మొలకెత్తిన పత్తి మొత్తాన్ని కొనుగోలు చేపట్టాలని, ప్రభుత్వం ఆ దిశగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కూరగాయల పంటలు కూడా నష్టానికి గురయ్యాయని, ముఖ్యంగా క్యాబేజీ పంట మొత్తం కూడా నాట్లు వేసి పక్వానికి వచ్చిన క్రమంలో తుఫాన్ కారణంగా పూర్తిగా పంట నష్టం వాటిలిందన్నారు. నారాయణపురం గ్రామంలో కూరగాయలు పండించే రైతులు లబోదిబోమంటున్నారని, అలాగే కల్లికోట, బిత్తరపాడు రైతుల పరిస్థితి కూడా ఇదేనని తెలిపారు. పంట ఎకరాకు సుమారుగా ముప్పై నుంచి నలబై వేల రూపాయల వరకు పంట పెట్టుబడి అయిందని, రాబడి సుమారుగా రెండు లక్షలు దాటే పరిస్థితి ఉందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగానికి మేలు చేయడం కోసం ఎన్యూమరేషన్ సకాలంలో చేయాలని, హార్టికల్చర్, అగ్రికల్చర్ అలాగే రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా అంచనా వేసి ఆయా వివరాలను గ్రామ సచివాలయాల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పార్వతీపురం : భారతదేశ మాజీ ఉపప్రధాని, మాజీకేంద్ర హోంశాఖ మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వజయంతి వేడుకలను శుక్రవారం స్థానిక ఎస్వీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జరిగాయి. కళాశాలలో జరిగిన కార్య క్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు మాట్లాడుతూ ఆయన సాధించిన విజయాలను, జాతీయ ఐక్యత కోసం చేసిన కృషిని వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలను విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారి, సీనియర్ లెక్చరర్ కె.రోజు, అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు కొత్తాడ శంకరరావు, గుప్తా,ఎం ఎల్లంనాయుడు, కె.శ్రీనివాసరావు, ఎన్ సత్యనారాయణ, శంకరరావు, పల్గునరావు, వెంకటరమణ, బి.తిరుపతిరావు, వైకుంఠరావు, ఎం సౌజన్య, ఉమామల్లేశ్వరి, గౌరీ శంకర్రావు, టి కిషోర్ కుమార్, నరేంద్ర, జగదీశ్వరరావు, హేమ సుందరరావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు,వాసు, నవీన్ కుమార్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తోటపల్లి బోట్ షికారు ఏర్పాటుపై జేసీ సమీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం : తోటపల్లి ఉద్యానవన పార్కులో బోట్ షికారు ఏర్పాటుపై జాయింట్ కలెక్టర్ & ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో శుక్రవారం ఆయన ఛాంబరులో సమీక్షించారు. ఇప్పటికే పార్కును అభివృద్ధిచేసి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగింది. పర్యాటకులను మరింత ఆకర్షించేలా బోట్ షికారు ఏర్పాటు కొరకు ఏపీ టూరిజం బోట్ కంట్రోల్ రూమ్ యూనిట్ మేనేజర్, విశాఖపట్నం మరియు ఋషికొండ ఏఈలతో జేసీ మాట్లాడారు. బోట్ షికారు పునః ప్రారంభానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈసమీక్షలో ఐటీడిఏ ఏపీఓ ఏ.మురళీధర్, టూరిజం బోట్ కంట్రోల్ రూమ్ యూనిట్ మేనేజర్, ఋషికొండ ఏఈ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు రక్తదానం

విశాలాంధ్ర-పాలకొండ : పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పాలకొండ పోలీస్స్టేషన్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ముందుగా డిఎస్పి ఎం రాంబాబు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు పోలీసులు రక్తదానం చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు పోలీసులు పోలీసులు ప్రజలతో మమేకమై ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసులతో పాటు పట్టణానికి చెందిన యువత రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. సాయంత్రం అమరులైన పోలీసులకు నివాళులర్పిస్తూ పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు సేవా నీరతని వారి త్యాగాలను గుర్తు చేశారు క్రమంలో సీఐ ప్రసాద్ రావు ఎస్సై ప్రయోగమూర్తి అరకు పార్లమెంట్ టిడిపి నాయకుడు పల్లా కొండలరావు ఎస్సై కళాశాగర్ అడపా బాబ్జి రాంబాబు పట్టణ యువత పోలీసులు స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ క్షేత్ర పరిశీలన

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : అర్హులైన వారికి ప్రభుత్వం ఇస్తున్న ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పూర్తి వివరాలు పరిశీలించేందుకు సబ్ కలెక్టర్ వైశాలి క్షేత్ర పరిశీలన చేశారు. శుక్రవారం ఆమె మండలంలోని గోపాలపురం, అడ్డాపు శీల, పిఆర్ఎన్ వలస, గ్రామాల్లో సుడిగాలి పర్యటించి చేసి, ఇటీవల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుని పూర్తి వివరాలు, అర్హుల అనర్హుల అన్నదానిపై నేరుగా దరఖాస్తుదారుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంతో సబ్ కలెక్టర్ ఈ పర్యటన చేయడు పట్టడం గమనారం. ఆమెతో వెంట హౌసింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగం మహోన్నతమైనది : ఎస్ఐ

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : పోలీసు అమరవీరుల త్యాగం మహోన్నతమైన దని ఎస్ఐ పాపి నాయుడు అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శుక్రవారం అరకు పాడేరు ప్రధాన రహదారిలో ఎస్ఐ పాపినాయుడు ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ కోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే అన్నారు. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా లెక్కచేయకుండా నిరంతరం ప్రజల కోసం సేవలందిస్తున్న శాఖ పోలీస్ శాఖ అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తమ వ్యక్తిగత జీవితాన్ని నిరంతరం త్యాగం చేస్తూ ప్రజాసేవలో ముందు ఉంటారన్నారు. దీపం తనని తాను కాల్చుకుంటూ ఆరిపోతు కూడా వెలుగునిస్తుందని, అదేవిధంగా పోలీస్ అమరవీరుల త్యాగాలు కూడా ప్రాణం పోతున్న కూడా సమాజంలో వెలుగులు నింపి అమరులైన వారు అని చెప్పారు. దీపపు కాంతి వలె అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు కావలసిన సేవలన్నీ నిష్పక్షపాతంగా వారికి అందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర-జి.మాడుగుల : భారత స్వతంత్రం కోసం గాంధీజీ అడుగుజాడలు నడుస్తూ బ్రిటిష్ వారి గుండెల్లో భయం పుట్టించిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రీయ ఎక్త దివాన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జి మాడుగుల పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం యూనిట్ రాన్ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ నుంచి యూనిట్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు ఎస్సై షణ్ముఖరావు సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ గన్ సిఆర్పిఎఫ్. ఏపీఎస్పీ పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా కోకన్వీనర్ అమర్
- అంబేద్కర్ కూడలి వద్ద జెండా ఆవిష్కరణ చేసిన యూనియన్ నాయకులు హరి

విశాలాంధ్ర-పాడేరు : అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ అమర్ అన్నారు. ఏఐటీయూసీ అల్లూరి జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం పాడేరులో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను అల్లూరి జిల్లా ఆటో డ్రైవర్, వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు హరి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ అమర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశంలో 105 సంవత్సరాల పోరాట చరిత్ర ఉన్న ఏకైక కార్మిక జెండా ఏఐటీయూసీ అని, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని నేటి వరకు పీడిత ప్రజలపట్ల అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూనే ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక లేబర్ చట్టాల్లో మార్పులు తెచ్చిందని,4 లేబర్ కోడ్లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని, కాంట్రాక్ట్ కార్మికులు,పెట్రోల్ బంక్ లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయిలు నిర్ణయించి అమలు చేయాలని, అలానే వేతనాలు సకాలంలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. అలానే వైద్య విభాగంలో పనిచేస్తూ వైద్య సిబ్బందికి ఇన్సెంటివ్స్ నేటికి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే వారికి ఇన్సెంటివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అల్లూరి జిల్లా ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు హరి మాట్లాడుతూ ఆటో కార్మికులు పి ఎఫ్, ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అల్లూరి జిల్లాలో ముఖ్యంగా పాడేరులో ఉన్న ఆటో స్టాండ్‌లలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. వాహనమిత్ర పథకం 2వ విడుత అములుచేసి అర్హులైన ఆటో కార్మికులుకు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రమేష్, అప్పలరాజు, ప్రసాద్, రాంబాబు, శ్రీను, అశోక్, ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారుల ఫెడరేషన్ నాయకులు మచ్చమ్మ, మణి, కొండమ్మ, కొండబాబు, లక్ష్మి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బలుసు పాపారావు మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-ఎటపాక : సమ, సమాజ స్థాపన కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన బలుసు పాపారావు మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ నాయకులూ పేర్కొన్నారు. ఎటపాక మండలం సీతాపురం గ్రామానికి చెందిన బలుసు పాపారావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతదేహంపై సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రావుల పల్లి రవి కుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, చింతూరు సీపీఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, వరద బ్రహ్మం, లంబూ శ్రీను, సున్నం శ్రీను, సవలం శ్రీరాములు మృతదేహంపై రెడ్ క్లాత్, సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు.

4 లేబర్ కోడ్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్దరణ చేయాలి

ఏఐటీయూసీ దేశంలో 105 సంవత్సరాల పోరాట చరిత్ర ఉన్న జెండా

ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.పండుబాబు



విశాలాంధ్ర-జి.మాడుగుల : 4 లేబర్ కోడ్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్దరణ చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.పండుబాబు అన్నారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జి.మాడుగుల జిసిసి కార్యాలయం వద్దంలో ఏఐటీసీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశంలోనే 105 చరిత్ర ఉన్న ఏకైక జెండా అని అన్నారు. స్వతంత్ర్య పోరాటంలో పాల్గొని నేటివరకు పీడిత ప్రజల పట్ల అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూనే ఉందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టంలో మార్పు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొర్ర శ్రీను బాబు కొర్ర సత్తి బాబు కిల్లో బాబు రావు గొల్లోరి శ్రీనుబాబు గొల్లోరి సురేష్ కొర్ర బుజ్జి బాబు కొర్ర మోహవ్ కొర్ర జొసెప్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సుమారు 50 ఎకరాల్లో వరి నష్టం

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవీపట్నం మండలంలో ఇటీవల ముంధా తుఫాన్ ప్రభావం కు సుమారు 50 ఎకరాల పంట కు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వర్షాలకు వరి పంట నేలకు ఒరిగినట్టు ఎంఏఓ వెంకటేశ్వరరావు తెలిపారు. పడిపోయిన వరిసెలల్లో నీరును సాధ్యమైనంత వరకు బయటకు పంపించే ఏర్పాటు చేసుకున్న తగిన జాగ్రత్తలు పాటిస్తే పంటను కాపాడుకోవచ్చని ఎంఏవో వెంకటేశ్వరరావు తెలిపారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస పాత్రుడు మాట్లాడుతూ భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో పటేల్ చేసిన కృషిని గుర్చి వివరించారు అదే క్రమంలో స్వదేశీ సంస్థానాల విలీనాన్ని చాకచక్యంగా నిర్వహించడంలో పటేల్ కృషిని వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వి రమణ, డాక్టర్ డి కెజియ, కే సంతోషి, రవీంద్ర నాయక్, జగదీష్ బాబు, నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పెదిరెడ్ల సతీష్, ఈశ్వర రావు, రవీంద్ర, పూర్ణ, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు రూ.7లక్షలు రుణాలు మంజూరు

విశాలాంధ్ర-హుకుంపేట : స్థానిక మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు రూ.7లక్షలు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఆ సంఘం చైర్మన్ టి మోహన్ దాస్ తెలి పారు.శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడు తూ రుణాలు మంజూరైన రైతులకు పి ఎస్ సి ఎస్ బ్యాంక్ వద్ద మండలానికి చెందిన 13మందికి చెక్కుల ను ఆయనతో పాటు డైరెక్టర్లు కలిసి అందజేస్తామ న్నా రు.వ్యవసాయ రైతులకు రుణా లిచ్చి ఆర్థిక భరోసా కల్పించడానికి ప్రభుత్వం ఈ రుణాలను పంపిణీ చేస్తుం దన్నారు.వీటిని రైతులు సద్వినియోగపరచుకొని వ్యవ సాయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం శ్రీనివాసరావు, బిఎం శ్రీనివాస్ పి ఎస్ సి ఎస్ బ్యాంక్ డైరెక్టర్లు వి.దాసన్న, కోట్నాపల్లి ఎంపిటిసి బాలకృష్ణ, సీఈవో అప్పలనాయుడు, కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సి. హెచ్.ఓ చైతన్యప్రియ కుటుంబానికి రూ. 3,00,000/- చెక్కు అందజేత

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ పరిధి మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న తాడేపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం (హెచ్‌డబ్ల్యూసి)లో సి.హెచ్.ఓగా విధులు నిర్వహిస్తూ తేది 26.01.2025న మరణించిన దొంగ చైతన్యప్రియ కుటుంబానికి ఆర్థిక బరోస క్రింద శుక్రవారం ఎక్సిస్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో యం.వో.యు ప్రకారంగా సహజ మరణ పరిహారం రూ. 3,00,000/- లను వారి కుటుంబ నామిని సభ్యులకు అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో అయన మాట్లాడుతూ ఈ నగదును కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణకు, పిల్లల చదువుల కొరకు ఉపయోగించుకోవాలని సూచించారు. వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.ఈ కార్యాక్రమంలో జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి జిల్లా కుష్టు, ఎయిడ్స్, జిల్లా క్షయ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్, ఎక్సిస్ బ్యాంకు నోడల్ అధికారి పి. శ్యాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఏ.ఓ సత్య నారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగులలో వైద్య శిబిరం

విశాలాంధ్ర- జి.మాడుగుల : మండలంలోని ఉరుము, గురుకుల, ఏకలవ్య పాఠశాలలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కిశోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఉరుములో జాతీయ రహదారి పనులు చేపడుతూ అనాగ్యలకు పాల్పడ్డా కూలీలకు ప్రత్యే వైద్య సేవలు అందించారు. అలాగే గురుకుల, ఏకలవ్య పాఠశాల విద్యార్థులు 125 మందికి చికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు నిర్వంచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తారణాధికారి ఎన్.ప్రకాశ్, సిబ్బంది లక్ష్మిపతిరాజు, కె.దొరబాబు, శాంతి, కనకమహాలమ్మ, గాయత్రి, పద్మాలత తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ
అల్లూరు సీతారామరాజు జిల్లా విభాగము
షార్ట్ టెండర్ ప్రకటన
Tender notice No: 02/EE/RIC/ASR/2025 - 26 తేదీ:31.10.2025
అల్లూరు సీతారామరాజు జిల్లా యందు 78.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 05 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు చివరి తేదీ 05.11.2025 టెండర్ స్వీకరణకు చివరి తేదీ 12.11.2025 మ 3.30గంటల వరకు
మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.
కార్య నిర్వాహక ఇంజనీర్

సోంబాబు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-పాలకొండ : నీటి సంఘ అధ్యక్షుడు లుంబురు గ్రామ మాజీ సర్పంచ్ రౌతు సోంబాబు కుటుంబానికి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ టిడిపి ఇన్చార్జి పడాల భూదేవి శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. సోంబాబు అకాల మరణానికి కారణం అడిగి తెలుసుకున్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మంచి నాయకుడిను కోల్పోవడం తమకు తీరని లోటని పేర్కొన్నారు వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు వారితోపాటు టిడిపి నాయకులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు గంటా సంతోష్‌కుమార్ కిమిడి కాశీంనాయుడు వాకమూడి అనీలు బొమ్మాలి సుధాకర్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నిజాయితీగల అధికారి మెడికల్ లీవ్ పెడితే... మెడికల్ బోర్డుకు రిఫర్ చేయడం న్యాయమేనా?

ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్న తోటి ఉద్యోగులు

విశాలాంధ్ర-పార్వతీపురం : సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న కె. కుమార్ వర్మ గతకొంతకాలంనుండి అనారోగ్యంకు గురికావడం, రకరకాల ఆపరేషన్లు కూడా చేయించుకున్నారు. ఆయన ఉద్యోగ కాలంలో మంచి అధికారిగా, అవినీతిలేనిఅధికారిగాపేరు తెచ్చుకున్నారు. అటువంటి గెజిటెడ్ ఆఫీసర్ ఇటీవల తనకు మరలా అనారోగ్యం కలగడంతో నెలరోజులపాటు మెడికల్ లేవు పెట్టుకున్నారు. రకరకాల కారణాలతో ఆయనపెట్టుకున్నసెలవును మెడికల్ బోర్డుకు పంపించడంలో అధికారులు తీసుకున్న నిర్ణయంపై పలు విమర్శలు వస్తున్నాయి. మంచిఅధికారిగా పేరున్న వర్మ ఆరోగ్యపరిస్థితి బాగులేకపోవడంతోనే సెలవుపెట్టుకుంటే ఎప్పుడూలేని రిఫరల్ చేయడం సమంజసమేనాపలువురు గెజిటెడ్ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని చాలా కార్యాలయాల్లో ముఖ్యంగా సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు ఎక్కువమంది విహార యాత్రలకు, పెళ్లిళ్లకు, ఆనందాలకోసం, స్వంత పనులు కోసం మెడికల్ లీవులు పెట్టుకోవడం సర్వసాధారణమైనది. మరి వారిపై ఎందుకు రిఫర్ చేయరో అర్థంకావడం లేదు. సీతానగరం మండలంలోని ఒకపంచాయతీ కార్యదర్శి జాయిన్ అయినరోజునే కనీసం పంచాయతీకి కూడా వెళ్లకుండా తర్వాత డ్యూటీకి రాకపోవడం, ఏడు నెలల తర్వాత వచ్చి చేరడం, తర్వాత అతనికి అన్ని ఫార్మాలిటీలు పూర్తిచేసి వేరేమండలానికి ఎలాబదిలీ చేశారోకూడా ఎవరికి అర్థంకాదు. అటువంటి వ్యక్తికి మెడికల్ రూల్స్ వర్తించవా అన్నది జగమెరిగిన సత్యం. కార్యాలయాల్లో చేతులను తడిపితే రూల్స్ అవసరంలేదని దీన్నిబట్టి స్పష్టంగా కనిపిస్తుంది. మెడికల్ లీవులపై దర్యాప్తులునిర్వహిస్తే చాలా విషయాలు బయటపడతాయన్నది యదార్థం. ఈ విషయం జిల్లాస్థాయి అధికారుల నుండి, ఎన్ జి ఓ లీడర్లవరకు అందరికీ తెలిసిందే. మెడికల్ లీవ్ లో నూటికి 95శాతం బోగస్ లీవులేఅన్నది జగమెరిగిన సత్యం. ఇటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు అధికారులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్యోగులు మాట్లాడుకోవడం గమనార్హం. డిప్యూటీ ఎంపీడీఓ వర్మను పార్వతీపురం మన్యం జిల్లా మెడికల్ బోర్డు ముందు హాజరు పరిచే విధంగా మెడికల్ లీవులు పెట్టిన ప్రతీఒక్కరినీ హాజరు పరిస్తే నిజాలు వెలుగులోకివస్తాయి. దీంతోపాటు సీతానగరం మండలంలో సెప్టెంబర్ నెలలో పదిరోజులపాటు ఎంపీడీవో ఎవరూ లేకపోయిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం గమనార్హం.గెజిటెడ్ ఆఫీసర్ గా నిర్వహిస్తున్న ఒకఅధికారి మెడికల్ లీవ్, లాంగ్ లీవ్,ఇంకో లీవ్ పెట్టుకునే అర్హతలేదాఅని అతనికుటుంబ సభ్యులు సైతం ప్రశ్నిస్తున్నారు. అవసరమైతే దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకునివెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేయడానికి కుటుంబసభ్యులు సిద్ధపడుతున్నారు.

బాధిత గిరిజన నాయకులపై కేసులు పెడతామన్న కలెక్టర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు కన్వీనర్ చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంపు స్టోరేజ్ బాధిత గిరిజనులు నాయకుల పైన క్రిమినల్ కేసులు పెడతామని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు కన్వీనర్, బోనంగి చిన్నయ్య పడాల్, కో కన్వీనర్ వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ లు అన్నారు. ఎర్రబొమ్మల పంచాయతీ, ఏర్నా పల్లి గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ ఎల్ పండయ్య ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు బాధిత గిరిజనులతో శుక్రవారం వారు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన అల్లూరి జిల్లా కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంప్ స్టోరేజ్ ల నిపుణుల కమిటీతో జిల్లా కలెక్టర్ సమావేశం అయిన విషయం అందరికి తెలిసిందేనని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో పోరాటాలు చేయడాన్ని తప్పుబడుతూ పాల్గొంటున్న నాయకుల మీద క్రిమినల్ కేసులు పెడతామని పత్రికల ముఖంగా జిల్లా ఎస్పీని పక్కన పెట్టుకొని జిల్లా కలెక్టర్ అనడాన్ని వారు తప్పు పట్టారు, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70, భూ బదలాయింపు చట్టం అమలులో ఉన్నప్పటికీ గిరిజన ప్రాంతంలో ఉన్న భూభాగమంతా ఖనిజాలు, ప్రాజెక్టుల పేరుతో తమ కళ్ళముందే ఆదివాసుల భూములు కోల్పోతున్నప్పుడు రక్షించుకోవలసిన బాధ్యత చాటి గిరిజనులుగా మాకు లేదా అని ప్రశ్నించారు., రాష్ట్ర ప్రభుత్వానికి ఏ హక్కు ఉందని ఆదాని, నవయుగ షిరిడి సాయి ఎలక్ట్రికల్ ప్రైవేట్ కంపెనీలకు జీవోలు ఇచ్చి రహస్యంగా సర్వే నిర్వహిస్తున్నారని మండి పడ్డారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక గిరిజనులకు ఉపాధి చూపిస్తామని పత్రికాముఖంగా హామీ ఇచ్చారని, మా ప్రాంతంలో మా ఉద్యోగాలే మాకు లేనప్పుడు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు వస్తాయా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు ఎత్తు తగ్గించాలని గిరిజనులు ఎన్ని పోరాటాలు చేసిన ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని, ఇప్పుడు వరదలు వస్తే పోలవరం బాధిత గిరిజన గ్రామాలన్నీ నీట మునిగిన విషయాలు కంటికి కనబడలేదా అన్నారు. దేశవ్యాప్తంగా ఆదివాసిలు ప్రాజెక్టులు, డ్యాములు, ఖనిజాలు పేరుతో తమ భూభాగం విడిచి 50 శాతం మంది గిరిజనులు వలసలు వెళ్లిపోవలసి వచ్చిందని, ఒరిస్సాలో మాచ్ కాండ్ పవర్ ప్రాజెక్టు కట్టినప్పుడు ఆనాడు ఉన్న దేశ ప్రధాని ఇందిరాగాంధీ చింతపల్లి మండలం తాజంగి ప్రాంతానికి అనేక మందిని తీసుకువచ్చారని గుర్తు చేశారు, అనంతగిరి, అరకు, హుకుంపేట, చింతపల్లి, జికే వీధి, కొయ్యూరు మండలాల్లో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ పంపు స్టోరేజీలు గిరిజన చట్టాలు, హక్కులను పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నాయని మండిపడ్డారు, చట్టాలు, హక్కులు కాపాడవలసిన కలెక్టరే పోరాటాల పైన, ఉద్యమాల పైన బెదిరింపులకు దిగి క్రిమినల్ కేసులు పెడతామనడం ఎంతవరకు సమంజసం అన్నారు. మాట్లాడే స్వేచ్ఛ రాజ్యాంగం తమకు కల్పించిందని, ఆ స్వేచ్ఛ తోనే ఈ ప్రాంతంలో ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్లు అందరూ గిరిజనులు అంటే చాలా అభిమానించే వాళ్ళని, వినతి పత్రాల రూపంలో సమస్యలు తీసుకువెళ్లినప్పుడు చాలా ఆనందపడి సమస్యలు పరిష్కారం చేసే వాళ్ళని అటువంటి మంచి తనం ఈ కలెక్టర్ కు కూడా ఉండాలని తాము కోరుకుంటున్నామన్నారు. గతంలో ఉన్న కలెక్టర్ సుమిత్ కుమార్ కూడా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు పైన గిరిజనుల కల్లు కప్పి దాటవేసే సమాధానం ఇచ్చారని, ఇప్పుడు 459 పేజీల ఫైనల్ పిజిబుల్ రిపోర్ట్ తయారు చేసేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల పైన, ఉద్యమకారుల పైన కలెక్టర్ వ్యాఖ్యలకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, ఇప్పటికే గిరిజన ప్రాంతంలో 1/70, భూ భాదలయిపుచట్టం రక్షణ లేకుండా పోయిందని, జీవో నెంబర్ 3రద్దు కావడంతో చేతికి అందవలసిన ఉద్యోగాలు మొత్తం పోయాయని, ఇప్పుడు గిరిజనులు బతుకుతున్న భూములలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పంపు స్టోరేజ్ ల పేరుతో గిరిజనులకు తమ భూభాగం నుంచి గెంటివేసే కుట్ర జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజలంతా ఒక తాటి మీదకు వచ్చి పోరాటం చేయవలసిన అవసరం ఏర్పడిందని, పోరాటమే మన మార్గమని సమాజానికి చాటి చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మలు ఉపసర్పంచ్, సెగ్గే సోమరాజు, తాంబేలి బాబురావు, పాంగి కామరాజు అధిక సంఖ్యలో ఆ ప్రాంత గిరిజనులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషి.. సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జాతి సమైక్యత కోసం ఎంతో పాటుపడి ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిను నేటి యువత ముందుకు నడవాలని దేశ సమైక్యత సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో సత్యం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడినందుకు పటేల్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు దేశ నిర్మాణ శిల్పి తొలి ఉప ప్రధాని హెూం మంత్రిగా పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని జాతి సమైక్యత కోసం ఆయన తీసుకున్న నిర్ణయం నీటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం మరియు జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంగ్లాండులో బారిష్టర్ పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగి వచ్చి దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారనీ, దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను కూడా చేపట్టారన్నారు. భారతదేశంలోని మొదటి భారత ఉప ప్రధానమంత్రిగాను, హెూం శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అని, ఆయన 562 సంస్థాలను భారతదేశంలోకి ఐక్యం చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారన్నారు, గుజరాత్ లో 182 మీటర్ల ఎత్తుగల విగ్రహం ఏర్పాటు చేశారన్నారు.చరిత్ర విభాగాధిపతి బి. శ్రీనివాస రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్యాంగం రూపొందించడం లో భాధ్యత వహించారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకట్రావు, డా.వై పద్మ, జి.హారతి,ఎస్ అప్పనమ్మ, డా.కె.శకుంతల, కె.శైలజ, ఎం.నాగమోహన్‌రావు, జి.సాయికుమార్, ఆర్.మౌనిక, పి.మోనిక, ఎన్ ఆనంద్, కె.లక్ష్మి ప్రసన్న కమారి, కీర్తి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎటపాక : జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎటపాకలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు,

ఎస్సై అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యతే మహా బలం అని, ఐక్యత లేకపోవడమే సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తున్నదని తెలిపారు. సర్దార్ పటేల్ గారు దేశ సమైక్యత కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ, ఎటపాక మండల ప్రజల్లో మరియు యువతలో జాతీయ ఐక్యత మరియు సమగ్రత భావాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది దేశ ఐక్యతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతిఒక్కరూ సర్దార్ పటేల్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రాంతీయ, భాషా భేదాలు లేకుండా దేశ అభివృద్ధికి, ఐక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మోతుగూడెం : భారత దేశ మొదటి ఉప ప్రధాన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవంను పురస్కరించుకొని మోతుగూడెం ఎస్ఐ ఎస్ కే సాదిక్ ఆధ్వర్యంలో యూనిట్ రన్ కార్యక్రమం నిర్వహించారు. సిఆర్పిఎఫ్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, డి ఏవి స్కూల్ సిబ్బంది, మరియు పోలీసు సిబ్బంది, మోతుగూడెం యువత ఈ యూనిట్ రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ యూనిటీ రన్ కార్యక్రమం లొ జాతీయ ఐక్యత ప్రమాణ స్వీకారం చేశారు. మోతుగూడెం పోలీస్ స్టేషన్ నుంచి ఏపీ జెన్కో గ్యారేజ్ వరకు ఐక్యత ర్యాలీ నిర్వహించారు.

జి.కే.వీధి : మండలంలోని పాఠశాల విద్యార్థులకు సర్దార్

వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని జీ.కే వీధి పాఠశాలలలోని విద్యార్థులకు వ్యాచారచన పోటీలు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను కొనియాడారు. ఎస్సై కే సురేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు జయంతి వేడుకల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉదయాన్నే యోగ,రన్నింగ్ కార్యక్రమాలు చేయడం ద్వారా ఎంతో ఉల్లాసంతో రోజంతా ఉండవచ్చని ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలియజేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవ ను విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం. ఎమ్మెల్యే శిరీషా దేవి

విధాలాంధ్ర-దేవీపట్నం : మొంథా తుఫాను వలన నష్ట పోయిన అందరిని ఆదుకుంటామని ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. మండలంలో ఇటీవల మొంథా తుఫాను వలన నష్ట పోయిన బాధితులను తెదేపా మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె బాధితులను ఓదార్చారు. పెద్ద భీంపల్లిలో మినుము పంట వేసి నష్ట పోయిన ప్రగడ దిగేశ్వరరావు, గేదెల సుబ్బారావుల పంట పొలాల్లోకి వెళ్లి స్వయంగా దగ్గరుండి పరిస్థితిని చూసి ఓదార్చారు. అలాగే ఇందుకూరుపేటలో కొత్తపల్లి వీర భద్రం, కొత్తపల్లి చిత్తబ్బాయి మరియు పోతుల గంగాజలంల పంటలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్ట పోయిన అందరికీ ఎలాంటి తారతమ్యం లేకుండా పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రస్తుత వాతావరణం పరిస్థితులు వలన ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని సంభంధిత అధికారులకు ఆదేశించారు. సహాయక చర్యల్లో కూటమి నాయకులు ముందు వరుసలో ఉండాలన్నారు. అలాగే పలు స్థానిక సమస్యలు ఆమె కి తెలుపగా ఆయా సమస్య లు పరిస్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు, డైరెక్టర్ జొన్నల రాంబాబు, మండల తెలుగు యువత నాయకులు జొన్నల శ్రీనివాస్ కుమార్, దాకారపు సత్యనారాయణ, మహిళా నాయకులు కె పోచమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు , మాజీ మండల అధ్యక్షులు మధుసూదన రావు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రైతు విభాగం అధ్యక్షుడు సారపు రాంబాబు, బీసీ విభాగం అధ్యక్షుడు ముచ్చు త్రిమూర్తులు, అడబాల వీరభద్రం, ఈత శివాజీ, చంద్రశేఖర్ (పండు) సిద్ధ వాసు, పాలపాటి నాగేశ్వరావు, కొమరం రామకృష్ణ కాంచెట్టి శ్రీను జనసేన పార్టీ మండల అధ్యక్షులు శారపు రాయుడు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కారం తమ్మన్న దొర, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎస్. సాల్మన్ రాజు, వ్యవ సాయ అధికారి వెంకటేశ్వరావు, మరియు వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయుధాల్లో ఏకే 47, 2ఇంచ్ మోటర్, 303, రైఫిల్స్, ఇన్సాస్, వాటి వినియోగం గురించి సోదాహరణంగా వివరించారు. అలాగే వాకి టాకీ, డ్రోన్ కెమెరా లు వినియోగం, అది పనిచేసే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఏపీ ఆర్ ప్రిన్సిపాల్‌కు, ఏపీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు, శ్రీ భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ కు జ్ఞాపికలను అందజేశారు. అలాగే పోలీస్ శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్, ఏఎస్ఐ దొర, పోలీస్ సిబ్బంది,సి ఆర్ పిఎఫ్ సిబ్బంది, ఏఎన్ఎస్ పార్టీ స్పెషల్ పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలమని ఎంపీడీవో సత్యం అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలగోడబ గ్రామంలో అయినా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల కాలువలని కూడికలు తొలగించడం, రక్షిత మంచినీటి పథకాలు వద్ద క్లోరినేషన్, అలాగే గృహ అవసరాల వద్ద మురికి నీరు నిల్వ ఉండకుండా మళ్లించడం తదితర కార్యక్రమం చేపట్టారు. ఇటీవల తుఫాను మూలంగా వర్షాలు కురవడంతో విష జ్వరాలు ప్రజల అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి వారి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని అలాగే ఆహార పదార్థాలు కూడా వేడివే తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు అయ్యేందుకు ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్డి , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యాన్ని కాపాడుకుందాం

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్రంలో రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమానికి పిలుపు ఇచ్చి ప్రజలందరి మద్దతు కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల బెలగాం చర్చి సెంటర్లో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో ప్రజలకు తెలియచేస్తూ వారి వద్ద నుంచి సంతకాలు సేకరించడం జరిగినదని మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగులు, విద్యార్థులు, యువత, వర్తక వాణిజ్య, మేధావి వర్గాలు వంటి అన్ని వర్గాల ప్రజలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేసి ప్రభుత్వ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ పూర్తి మద్దతును తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముప్పల సత్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు చందాన ఆనంద్, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్, వండాన నేతాజీ, సువ్వాడ లావణ్య, ఎడ్ల త్రినాథ, తెలుగు బోదయ్య, రూరల్ ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధం, బి.రవికుమార్, పార్టీ ప్రతినిధులు పాత గౌరీశంకరరావు, దేవుపల్లి నాగరాజు, సువ్వాడ శ్రీనివాసరావు, అలజంగి జితేంద్ర, చింతాడ రాజేష్, విజయలక్ష్మి, వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు శక్తి టీంల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పార్వతీపురంలోని టిఆర్ఎంఎం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్, గవర్నమెంట్ హైస్కూల్ (బ్రాంచి స్కూల్), రాయగడ రోడ్డులోని జ్యోతి ఐటిఐ విద్యార్థులకు, పార్వతీపురం పట్టణంలోని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం మరియు బాల్య వివాహం 1098, మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), మహిళా కానిస్టేబుళ్లు (డబ్ల్యూపిసిస్) రామలక్ష్మి, పద్మ, శక్తి టీం 1 మరియు 2 పాల్గొన్నారు.

గో చెక్కలో కోరన్న మంగన్నల వర్ధంతి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : శ్రీకాకుళం రైతాంగ సాయుధ పోరాట తొలి అమరులైన కామ్రేడ్ కోరన్న మంగన్న వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గోచక్క గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ వర్ధంతి నిర్వహించారు. 58వ వర్ధంతి సభ వేడుకలకు హాజరైన కామ్రేడ్లు నాడు సాయుధ పోరాటంలో కోరన్నలు మంగన్నలు చూపించిన ప్రతిభను గుర్తు చేసుకుంటూ విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ జన్ని ముత్యాలు అధ్యక్షత వహించగా, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి పోల ఈశ్వరరావు హాజరై నివాళులర్పించారు. ఈ వర్ధంతి వేడుకలకు ఈస్ట్ జిల్లా కార్యదర్శి గోపాలం అఖిల భారత రైతు కొలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిల్ల లక్ష్మణరావు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామణి తదితరులు హాజరై కోరన్న మంగన్న చూపిన విప్లవ బాటలో ఉద్యమాల ఊపిరిగా గిరిజనుల హక్కుల సాధనకు నడవాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని లీడికివలస గ్రామంలో కూడా ఘనంగా కోరన్న మంగన్నల 58వ వర్ధంతి సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి సీతారాం విప్లవ జోహార్లు అర్పించారు.

ప్రమాదం పొంచి ఉంది... తస్మాత్ జాగ్రత్త : సీఐ

విశాలాంధ్ర-కొయ్యూరు : తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఘాటి రోడ్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణాలు కొనసాగించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ డౌనూరు మీదుగా నర్సీపట్నం చింతపల్లి వెళ్లే రహదారిలో కొండ చరియలు జారిపడే ప్రమాదం ఉందని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారని వర్షాలు నేపథ్యంలో కొండ చరియలు పడే ప్రమాదం ఉందని ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసమన్నారు. వాహనదారులు రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. అలాగే మండలంలో ఏ ప్రాంతంలోనైనా ఎటువంటి సంఘటనలు జరిగిన కొయ్యూరు పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని ప్రజా నికాన్ని కోరారు.

మహిళల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

సఖి సురక్ష ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మహిళల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సఖి సురక్ష కార్యక్రమాన్ని పార్వతీపురంలోని విజయలక్ష్మి కళ్యాణమండపంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలను ఉచితంగా చేయడం ప్రశంసనీయమన్నారు. మహిళల ఆరోగ్యపరిరక్షణతో పాటు వారి ఆర్థిక ప్రగతికి చంద్రబాబు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వెల్లడించారు. ప్రజల కోసం ఆలోచించే నాయకత్వలక్షణాలు చంద్రబాబు సొంతమని పేర్కొన్నారు.సఖిసురక్ష కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, డాక్టర్స్, టిడిపి నాయకులు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఎఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలంలో ఎఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంతాల పండుబాబు ఆధ్వర్యంలో ఆసంఘం, హమాలీలతో కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంబాబు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాలు 26వేలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులను సమాగ్ర సంక్షేమ బోర్డు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదామని పండుబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనుబాబు, కె.సత్తిబాబు, కె.బాబురావు, జి.శ్రీను బాబు, జి.సురేశ్, కె.మోహన్, కె.బుజ్జిబాబు, కె.జోషేఫ్ తదితరులు పాల్గొన్నారు.

మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి

విశాలాంధ్ర -జీకే వీధి :మండలంలోని మొంథా తుఫాను కారణంగా రైతులు వరి ఇతర పంటలు నష్టపోయిన వారికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపరిహారం అందించాలని వైసిపి మండల కార్యదర్శి, సోషల్ మీడియా అధ్యక్షులు పాతును లక్ష్మణ్ డిమాండ్ చేశారు.తుఫాను కారణంగా వరి పొలాలు,ఇల్లులు కోల్పోయి లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రింతాడ,పెదవలస పంచాయతీ పరిధి గ్రామాల్లో వరి పొలాలు, ఇల్లులు కోల్పోయిన లబ్ధిదారులు, రైతులను నష్టపరిహారం త్వరితగతిన అందేలా అధికారులు చర్యలు చేపట్టి ఆదుకోవాలని ఎన్డీఏ కూటమి నాయకులు దృష్టి సారించి నష్టపరిహారం చేరేలా నాయకుల కృషిచేయాలనిఆయన అన్నారు

మహిళలపై నేరాలుజరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో మహిళలపై వరకట్న, లైంగిక, ఇతర వేధింపులు, నేరాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వరకట్న నిషేధ చట్టం -1961 , మిషన్ శక్తి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడేళ్లలో వరకట్న, ఇతర లైంగిక వేధింపుల కేసులు తగ్గుముఖం పట్టాయని అన్నారు. జిల్లాలో ఎటువంటి వేధింపుల కేసులు లేకుండా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతోనే అది సాధ్యం అవుతుందని తెలిపారు. మహిళల సాధికారత, భద్రతా దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రత, రక్షణతో పాటు సాధికారతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. పోక్సో కేసులు నమోదు అవుతున్నాయని, ఇటీవలే ఒక పోక్సో కేసు నమోదైనట్లు చెప్పారు. అటువంటి వారికీ కౌన్సిలింగ్ ఇస్తున్నామని చెప్పారు. పార్వతీపురం, పాలకొండ, సాలూరు లలో మూడు శక్తి బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.ఈ శక్తి బృందాలు మహిళలపై నేరాల గురించి ఎక్కువ అవగాహన కల్పిస్తారని, అవగాహన, సాధికారతను ప్రోత్సహించడానికి పాఠశాలలు మరియు కళాశాలలలో శక్తి వారియర్ గ్రూపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, హాట్‌స్పాట్‌లు, బాలికల హాస్టళ్లు మరియు జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో శక్తి బృందాలు స్థానిక పోలీసు సిబ్బంది సమన్వయంతో గుడ్ టచ్ అండ్ టచ్, పోక్సో చట్టం, మహిళలకు సంబంధించిన నేరాలు, బాల్య వివాహాలు మరియు అత్యవసర సంప్రదింపు నంబర్లు (112.181.1930, 1098) మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి టి.కనకదుర్గ జిల్లాలో వరకట్న నిషేధ చట్టం, మిషన్ శక్తి కార్యక్రమాల అమలుపై కలెక్టరుకు వివరించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ & ఐటిడిఏ పిఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఎస్పీ ఎం.రాంబాబు, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజకుమార్, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి పి.వెంకటేశ్వర రావు, ఇతర జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర.-వి. ఆర్.పురం:పోలవరం నిర్వాసితుల సమస్యలు త్వరగా పరిష్కారం కావాలంటే రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలని వి ఆర్ పురం సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం చొక్కనపల్లి గ్రామంలో సున్నం.సీతమ్మ అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా కేంద్రం పాడేరు ప్రజలకు అందని ద్రాక్షలా ఉందని,జిల్లా అధికారులను కలిసి తమ సమస్యలను నేరుగా చెప్పుకొనే అవకాశం లేకుండా ఉన్నదని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు.రంపచోడవరంలోని11 మండలాలు,ఏలూరులోని 4 మండలాలు, నాన్ షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన గ్రామాలను కలుపుతూ రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం వల్ల జిల్లా అధికారులందరూ అందుబాటులో ఉంటారని ఏ సమస్య వచ్చినా ప్రజలు నేరుగా అధికారులకు చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. దీనికి తోడు ఏలూరులో నాలుగు మండలాలు పోలవరం సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, రంపచోడవరం 5 మండలాల్లో నిర్వాసిల సమస్య ప్రధానంగా ఉన్నదని రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా చేయడం వలన నిర్వాసితుల సమస్య ప్రధాన ఎజెండాగా జిల్లా అధికారులకు ఉంటుందని దాని ద్వారా త్వరగా నిర్వాసితుల సమస్య పరిష్కారం అవడానికి వీలవుతుందనీ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నూతన జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు తోడం.రాజు, గొర్రె.రాజు, అనిల్, నాగేశ్వరరావు, బూబమ్మ, శ్రీను,బాలు,గాలిదేవుడు,మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం

విశాలాంధ్ర -గంగవరం :మండలం లో శుక్రవారంఆముదాలబంద, రాజంపాలెం గ్రామంలో 104 సంచార చికిత్స ప్రోగ్రామ్ పెట్టడం జరిగింది. క్యాంపు లో 73 ఓ పి వచ్చింది అందులో 35 మంది బీ పి పేషెంట్స్ , 40 మంది షుగర్ పేషెంట్స్ 10మంది జ్వరాలు ఇతర రోగులని చూడటం జరిగిందిఅలాగే ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం కూడా నిర్వహించడం . ఈ కార్యక్రమం భాగంగా దోమల యొక్క లార్వే దశ లోన్ నిర్మూలించాలని , ప్రజలకు చెప్పడం జరిగింది,దోమల తెరలు వాడాలి అని, నిల్వ నీటిని ఉంచుకోవడం తగ్గించాలి అని ప్రజలకు సూచించడం జరిగింది,స్కూల్స్ మరియు అంగన్వాడీ పిల్లలను సందర్శించి ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగింది,డాక్టర్ శ్వేత , పి హెచ్ మనీ, హె వీ రత్నమ్మ, ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ కోరన్న, మంగన్న వర్ధంతి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం, కొండాడ పంచాయతీ, లాడ గిరిజన గ్రామంలో కామ్రేడ్ కోరన్న మంగన్న భారత కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ అనేక పోరాటాలు చేసిన ఘనత వీరికి దక్కుతుందని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి. మన్మధరావు తెలిపారు. వీరి వర్ధంతి కార్యక్రమాన్ని వారి స్తూపం వద్ద పూలదండలు వేసి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు.

డిఏవి స్కూల్ నందు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర -మోతుగూడెం :సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏపీ జెన్కో డి ఏవి స్కూలు నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీర్ కె.వి రాజారావు ఎస్ ఈ చిన్న కామేశ్వరరావు, డిఈ లు బాలకృష్ణ, వరప్రసాద్ బాబు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఐక్యత ర్యాలీ చేపట్టిన పోలీసులు

విశాలాంధ్ర -రాజవొమ్మంగి: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ ఐపీఎస్, రంపచోడవరం డిఎస్పి శ్రీ డి ఎస్ ప్రశాంత్, రాజమ్మంగి సి ఐ శ్రీ గౌరీ శంకర్ ల ఆదేశాల మేరకు రాజవొమ్మంగి ఎస్సై అల్లూరి సెంటర్ నుండి ఐదదనాపల్లి సెంటర్ వరకు,జడ్డంగి ఎస్సై చినబాబు పోలీస్ స్టేషన్ నుండి సెంటర్ వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ని నిర్వహించారు,ఈ సందర్భంగా రాజవొమ్మంగి ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత,స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన,భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 జయంతి,భారతదేశ ఐక్యత,సమగ్రతలకు ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ,జాతీయ ఐక్యతా దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 31వ తేదీన జరుపుకోవాలని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు,సర్దార్ పటేల్ ఉక్కు మనిషి స్ఫూర్తి ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాలు భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి అతి తక్కువ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమానముగా ఉండడానికి కారణం స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అలాగే భారతదేశంలో ఐఏఎస్ ఐపీఎస్ పదవులను రూపకల్పన చేసి ప్రజలకు దేశ సమగ్రత దేశంలోని వివిధ వర్గాల,ప్రాంతాల ప్రజల మధ్య జాతీయ సమైక్యత మరియు సమగ్రత యొక్క సందేశాన్ని వ్యాప్తి చేసిన మహోన్నతుడని తెలియ చేసినారు.

మండల సమస్యలను ఐటీడీపీఓ తెలిపిన అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్

విశాలాంధ్ర-ఎటపాక : అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ తన మిత్ర బృందంతో ఐటిడి పిఓ శుభం నోఖ్వాల్(ఐ ఏ ఎస్) ని శుక్రవారం చింతూరు ఐటిడిఎఫ్ఈఓ ఆఫీస్ నందు మర్యాద పూర్వకంగా కలిసి, దుశాలువా కప్పి సన్మానం చేశారు. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ప్రసాదాలను అందిచారు. అనంతరం గ్రామీణ రహదారులు, మంచి నీటి సమస్య,పూర్తి కానీ అంగన్వాడీ కేంద్రాలు, రాజు పేట గ్రామం నుంచి కన్నాయి గూడెం గ్రామం వరకు గుంతల మాయంగా మారిన జాతీయ రహదారి ఇలా పలు సమస్యలను ఐ టీ డి ఏ పి ఓ కి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అయన వెంటనే స్పందించారు. ఆయన కు మండల ప్రజల తరుపున ప్రత్యేక హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టీసి గోడేటి రవి కుమార్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పోసుపులేటి రాంబాబు పాల్గొన్నారు.

పరుగు పందెంలో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర- అనంతగిరి:మండలంలో గల మేడపర్తి గ్రామానికి చెందిన పాడి సైలేష్ అనే విద్యార్థి పరుగుల పందెం పోటీలో ప్రతిభ కనబరుస్తున్నాడు విశాఖ జిల్లాలోని తాళ్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న సైలేష్ మండల స్థాయిలో 100 మీటర్లు జిల్లా స్థాయిలో 200 మీటర్ల పరుగు పందెం లో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు ముందు జరిగిన రెండు పోటీలలో ప్రథమ స్థానం లో నిలిచిన గిరి విద్యార్థి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు బాలుడిని ఉపాధ్యాలు తోటి విద్యార్థులు అభినందించారు.

ఫార్మసిస్ట్ సంజీవి పై చర్యలు తీసుకోవాలి

-గత ఇంచార్జీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి టి విశ్వేశ్వర నాయుడు,

-అక్రమాలకు పాల్పడిన సొమ్ము, పరికారాలు రికవరీ చేసి కేసు నమోదు చేయాలి

-అల్లూరి జిల్లా ఆదివాసి సేవా సంఘం కో ఆర్డినేటర్ రాజుబాబు జిల్లా కలెక్టర్ కు



విశాలాంధ్ర -పాడేరు న్యూస్ : అల్లూరి పాడేరు జిల్లా , గత ఇంచార్జీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి విశ్వేశ్వర నాయుడు, మరియు ఫార్మసిస్ట్ సంజీవిల పై చర్యలు తీసుకోవానీ కోరుతూ అల్లూరి జిల్లా ఆదివాసి సేవా సంఘం కో ఆర్డినేటర్ రాజుబాబు శుక్రవారం స్పందనలో జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం రాజుబాబు మీడియాతో మాట్లాడుతూ. సంజీవరాజు ఫార్మసిస్ట్ హుకుంపేట పీహెచ్ లో విధులు నిర్వహించే క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఐటీడీఏ పాడేరులో ఉన్న సీడీ ఏస్ (డ్రగ్ స్టోర్) ఇంచార్జి గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నరనీ,సంజీవ రాజు ఫార్మసిస్ట్ అల్లూరి జిల్లా ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ గాకూడా చలామణి అవుతున్నారన్నారనీ, అధికార బలంతో కోవిడి-19 సమయం లో ప్రభుత్వం ప్రజల కోసం సరపరా చెయ్యవలసిన మాస్క్ లు, మందులు అమ్ముకున్నారని ఆరోపించారు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరవలసిన అనేక వస్తువులు దారితప్పించాలని,అల్లూరి జిల్లా కేంద్రంలో ఎమ్ ఎల్ హెచ్ పి లకు చేరవలసిన ఫర్నిచర్, లాప్టాప్, కంప్యూటర్, టేబుల్ కుర్చీలు కూడా సీడీస్ నుంచి మళ్లించారని ఆరోపించారు, రంపచోడవరం, చింతూరు విలేజ్ హెల్త్ క్లినిక్ లలో చాలా వరకు ఎమ్ ఎల్ హెచ్ పి లు కూర్చోటానికి కుర్చీలు కూడా సరఫరా చెయ్యలేదన్నారు. హుకుంపేట పీహెచ్ నుంచి రూడకోటపీ హెచ్ సి కు జనరల్ ట్రాన్సుర్ అయినప్పటికీ వెళ్లకుండా ఇక్కడే తిష్టావేశారని, పెదబయలు పి హెచ్ సి ఫార్మసిస్ట్ నీ టెదిరింపులకు గురి చేసి రూడకోట పీహెచ్ సి లోమూడు రోజులు మిగిలిన మూడురోజులు పెదబయలు పీహెచ్ సి లో పని చేసేలా భయభ్రాంతులకు గురిచేసి ప్రస్తుతం పని చూపిస్తున్నారని అన్నారు..ఇంతలో అప్పటి డి ఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా బదిలీ పై వెళ్ళడంతో జిల్లా కలెక్టర్ వారు సీనియర్ వైద్యులను అల్లూరి జిల్లా కు డి ఎం అండ్ హెచ్ వోగా తమార్చ విశ్వేశ్వర నాయుడు వేయగా ఇద్దరు కలిసి చాలా మంది డెప్యూటేషన్ అర్హులుగా ఉన్న వారిని కక్షలతో రద్దు చేయించటం, (సీడీస్ లో ప్రభుత్వ సహయకులు ఉన్నప్పటికీ) కూలీలు పేరున ట్రావెలింగ్ అను అంశాల పై ప్రభుత్వ సొమ్ము అడ్డదారి బిల్లు రషీదులతో అధిక మొత్తంలో నిధులు గోల్మాల్చేశారని ఆరోపించారు. సంజీవ రాజు ఫార్మసిస్ట్ కి అండగా గత ఇంచార్జీ డీఎం అండ్ హెచ్ ఓ టి విశ్వేశ్వరనాయుడు జతకలిపై అనేక అక్రమాలు చేశారని, సంజీవ రాజు ఫార్మసిస్ట్, విశ్వేశ్వర నాయుడు పై ఉన్న ఆరోపణలను విచారణ జరిపించి చర్యలు తీసుకోని, సొమ్ము రికవరి చేసి కేసు పెట్టాలని,జిల్లా కలెక్టర్ వారికి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశామని, సానుకూలంగా స్పందించి విచారణ జరిపిస్తానన్ని హామీ ఇచ్చారనీ అన్నారు.

విద్యార్థిని మృతి పై దర్యాప్తు

విశాలాంధ్ర- అనంతగిరి: మండలంలో ఇటీవల జరిగిన భీంపూలు విద్యార్థిని అంజలి మృతి వ్యవహారంపై విచారం నిమిత్తం అసిస్టెంట్ కలెక్టర్ నీ నియమించినట్లుగా ఏ టి డబ్ల్యూ వెంకటరమణ తెలిపారు త్వరలో విచారణ నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు సఖి సురక్ష దోహదపడుతుంది

మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర- సాలూరు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అందులో భాగంగా సఖి సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని మంత్రి సంధ్యారాణి అన్నారు.శుక్రవారం దాసరివీధిలో ఉన్న సీతారామ కళ్యాణమండపం లో నిర్వహించిన సఖి సురక్ష హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మంత్రి సంధ్యారాణి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని భావించి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం నకు శ్రీకారం చుట్టారన్నారు.సమాజంలో మహిళల భాగస్వామ్యం పెరగాలంటే,ఆర్థిక సుస్థిరత మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు.మహిళలు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో 16 రకాల పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా చేస్తుందన్నారు.ఆధునిక యంత్ర సామాగ్రితో హెల్త్ స్క్రీనింగ్ చేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు నిమ్మాది చిట్టి మరియు నాయకులు పాల్గొన్నారు....

60 పేద కుటుంబలకు వాటర్ ఫిల్టర్స్ ఉచితగా పంపిణీ

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్ల మండలంలోనీ బి సి కాలనిలో కృప భారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వాటర్ ఫిల్టర్స్ పంపిణీ నిర్వహించారు ఒక ఫిల్టర్ ఖరీదు 9000 వేల రూపాయలు ఇలాంటివి మొత్తం 60 కుటుంబాలకు ఉచితంగా సహాయం చేసారు.అలాగే ఈ ఫిల్టర్స్ ఎలా వాడుకోవాలో ఒక డెమో చేసి చూపించారు.వర్ష కాలం,గోదావరి వరదల సమయంలో బాగా ఉపయోగపడతాయి అని కృప భారతి చారిటబుల్ ట్రస్ట్ చెర్మెన్ పాస్టర్ రెవరెండ్ కె కృపారావు తెలియ చేశారు. అలాగే ఈరోజు పాస్టర్స్ ఫెలోషిప్ లో 70 మంది పాస్టర్స్ కు డిజిటల్ ఆడియో బైబిల్ ను ఉచితంగా అందించారు.ఈ బైబిల్ ఛార్జిగ్ కరంట్ ద్వారా సోలార్ ద్వారా ఛార్జింగ్ చేసుకోవచ్చు. దీని ఖరీదు 5000 వేల రూపాయలు ఉంటుంది ఇది జాగ్రత్తగా వాడుకోవాలి అని కె బి సీ ట్రస్ట్ చెర్మెన్ పాస్టర్స్ కు తెలియ చేశారు. కృపభారతి చారిటబుల్ ట్రస్టు అనేక విధాలుగా సమాజంలో కుల మతాలకు భిన్నంగా,సమాజంలో సహాయక చర్యలు చేపట్టాలని ఈ కార్యక్రమనికి వచ్చిన పాస్టర్స్ అందరూ ప్రార్థనలు చేసి కృపభారతి చారిటబుల్ ట్రస్ట్ చెర్మెన్ కె కృపారావు ను అభినందించారు.

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కారం అవుతాయని సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి నిర్మల,పి రామరాజు అన్నారు,శుక్రవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ సమావేశ మందిరంలో సిఐటియు మండల సమావేశం రామరాజు అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లకు తలొగ్గి కార్మికుల ఎనిమిది గంటల పని స్థానంలో 10 గంటలుగా మార్పు చేసి కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు, అలాగే శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తుందన్నారు,కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల చట్టాల్లో తెచ్చిన సవరణలు తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని ప్రభుత్వం పూనుకుందని ఈ చర్యలు తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు, అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం, 108,104,ఆరోగ్య మిత్ర, వివోఏ లకు కనీస వేతనాలు,పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధించి వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లైములు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిఐటియు,అంగన్వాడి ఆశ వివోఏ భవన నిర్మాణ రంగం నాయకులు రాంబాబు,కె వెంకటలక్ష్మి,టి శ్రీను,ఎస్ వీరబాబు,దుర్గా,బుజ్జి,అప్పారావు,ఎం శ్రీను, రాజేశ్వరీ,అమ్మిరాజు,కుమారి,టి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన అన్నదాతల బతుకులు



విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ముంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ పంటలు భారీ నష్టాలనే చూడాల్సి వచ్చింది. దీంతో వరి పత్తి జొన్న పంటలకు అపారమైన నష్టం వాటిల్లడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు మండలంలోని వ్యవసాయ రంగాన్ని ఆధారంగా తీసుకుని కాలం వెళ్లబుచ్చుతున్న అన్నదాతలకు ఈ తుఫాను వల్ల జరిగిన భారీ పంట నష్టాలను కళ్లారా చూస్తూ కంటనీరు పెడుతున్న వైనం. చాలా చోట్ల వరిచేలు నేలవాలి దర్శనమిస్తుండ దంతోప్రభుత్వ సాయంకోసం ఎదురు చూస్తున్నారు. వీలైనంత తొందరగా అధికారులు స్పందించి ప్రభుత్వానికి నివేదికలు పంపించేలా చర్యలు తీసుకొని నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కాగా మండలంలోని ఇటిక అంకవరం గడ్డ తిరువాడ కుందరు తిరువాడ కొదమ చింతలబెలగాఒ, గడసింగపురం డంగ భద్ర జియ్యమ్మ వలస తదితర పంచాయితీల పరిధిలో వరి అరటి జొన్న పత్తి తదితర పంటలకు ఏడాది పొడవునా అపారమైన పెట్టుబడులు పెట్టి కష్టపడి కష్టపడి పనిచేసి పంట చేతికి వస్తున్న తరుణంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పంటలను నేలపాలు చేసింది ఇది ఇలా ఉండగా మండలంలోని పెదబుడ్డిడీ గ్రామంలో వరి చాలా ఎకరాలలో నేలకొరిగి నీటిలో తడవడంతో తీవ్ర నష్టం జరగడంతో తీవ్ర ఆందోళన చెందిన అన్నదాతలు బలిమి వెంకటరమణ రౌతు శశిభూషణరావు మద్ది సాంబి నాయుడు బలిమి శాంతారావు స్థానిక ఇన్చార్జ్ విఆర్వో దూసి తిరుపతిరావును సంప్రదించి పంటలను చూపించి లబోదిబోమంటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయండి అంటూ వాపోయారు.

గంజాయి అక్రమ రవాణా నిందితుడికి 10 సం.లు శిక్ష లక్ష రూపాయలు జరిమాన

విశాలాంధ్ర-అనంతగిరి : శుక్రవారం గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు రాజు కు తండ్రి రానా సింగ్ (39), అట్టుట విలేజ్, ఘజియాబాద్ ఉత్తర ప్రదేశ్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ?1,00,000/- జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో ఇంకా 01 సంవత్సరాలు అదనపు సాధారణ జైలు శిక్ష విధిస్తూ, చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి ఎమ్ . హరి నారాయణ ఈరోజు తీర్పు వెలువరించారు.

కేసు నేపథ్యం ... 2020 సెప్టెంబర్ 20 న మధ్యాహ్నం 12 గంటల సమయంలో, అనంతగిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన అప్పటి ఎస్సై కె రాము సిబ్బందితో కలిసి అనంతగిరి జూనియర్ కాలేజ్ జంక్షన్ వద్ద పక్కా సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో, అరకు గ్రామం వైపు నుండి నిందితుడు రాజు హెచ్ ఆర్55x2769 నంబరు గల లారీ లో 31 గోనె బస్తాలలో 620 కిలోల గంజాయి రవాణా చేస్తున్నాడు. పోలీసులు రావడాన్ని గమనించిన నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటపడి పట్టుకుని అనంతగిరి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 86/2021 అనంతగిరి కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడు ఒరిస్సా పరిసర ఏజెన్సీ ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, గోనె బస్తాలలో నింపి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు రవాణా చేస్తున్నట్టు తేలింది. పోలీస్ బృందం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. ఈ కేసులో అప్పటి ఎస్సై కె. రాము, మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి డీ బాబు దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. న్యాయస్థానంలో ప్రస్తుత అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి గారు మరియు అనంతగిరి ఎస్సై డి.శ్రీనివాసరావు గారు సాక్షులు సకాలంలో ప్రవేశపెట్టి సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు, వాదనల ఆధారంగా గౌరవ న్యాయస్థానం ఈ రోజు పైశిక్షను విధించింది. జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ , ఐపీఎస్ గారు, గంజాయి కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పోలీసు శాఖకు విజయంగా అభివర్ణిస్తూ, ఈ కేసులో కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారులకు, అనంతగిరి పోలీసులకు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం

విశాలాంధ్ర -గుమ్మలక్ష్మీపురం : దేశ సమైక్యతలో తన వంతు కృషి చేసి భిన్నత్వములో ఏకత్వాన్ని సాధించిన ఘనులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టీ శ్రీవరం విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాల ఆర్ట్స్ మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగములు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఎక్తా దివస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం లో భాగముగా విద్యార్థులు గొప్ప వారి జీవిత విశేషాలను అధ్యయనం చేయాలని కోరారు. అనంతరం హిస్టరీ లెక్చరర్ కుమారి ఎ. శ్రీవాణి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినా కొన్ని ప్రాంతాలు స్వయం పాలనలో ఉన్నాయని అలాంటి వాటిని దేశములో ఐక్యం చేయడములో కీలక పాత్ర వహించారని సర్దార్ బిరుదు పొందారని అన్నారు. పొలిటికల్ సైన్స్ లెక్చరర్ జమ్మయ్య గారు మాట్లాడుతూ ఐక మత్యమే మహాబలం కాబట్టి దేశమంతా ఏకం కావాలని వివరించారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రామయ్య ఐ క్యు ఏ సి కోర్డినేటర్ డా. స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్భవ్ కళా ఉత్సవ్ ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్



విశాలాంధ్ర-మారేడుమిల్లి: మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరగనున్న ఉద్భవ్ కల్చరల్ అండ్ లిటరరీ ఫెస్ట్, కళా ఉత్సవ్-2025 కార్యక్రమాల ఏర్పాట్లను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పరిశీలించారు.శుక్రవారం ఆయన పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి, జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి విభిన్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగబోయే ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే గిరిజన గీతాలు, గిరిజన నృత్యాలు, వాయిద్య ప్రదర్శనలు ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎమ్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, అడిషనల్ డిఎం మరియు హెచ్ఓపీ సరిత, ఎంపీడీవోలు ఎం. బాపన్నదొర, కుమార్, మండల విద్యాశాఖ అధికారి ముత్యాలరావు, తహసీల్దార్ బాలాజీ, ఆర్ఐ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం పోలీస్ స్టేషన్ కి ఎస్పీ

విశాలాంధ్ర-చింతపల్లి:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ చింతపల్లి మండలంలోని ఎ.అన్నవరం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డ్స్ అన్ని తనిఖీ చేసి తన సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్పి నవజ్యోతి మిశ్రా, సీఐ ఎం వినోద్ బాబు, అన్నవరం ఎస్ఐ వీరబాబు, అన్నవరం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రవరం పిసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం : గొందిపాకల ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రావు

విశాలాంధ్ర-చింతపల్లి : గొందిపాకల పంచాయతీ ఎర్రవరం రెవెన్యూ గ్రామ పిసా కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగిందని గొందిపాకల ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావు అన్నారు. ఈ ఎన్నికలో పీసా కమిటీ ఉపాధ్యక్షునిగా కిలో రమేష్, పీసా కమిటీ కార్యదర్శిగా కొర్ర కొండబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పీఎస్‌ఆర్ కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు రమేష్, కొండబాబులు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కుల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి : సిఐ గోపాలకృష్ణ

విశాలాంధ్ర-చింతూరు : ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని చింతూరు గోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రీయ ఎక్త దివస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా శుక్రవారం చింతూరులో 2కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈసందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడుతూ దేశాన్ని ఏకంగా చేసిన లోహపురుషుడని ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సామాజిక సామరస్యం, జాతీయ భద్రత కాపాడుకోవడంలో ఆయన చేసిన పాత్రను వివరించారు. యువత ఐక్యత, సమగ్రత ప్రజాసేవ ల ప్రేరణను పటేల్ జీవితం నుండి పొందాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత గూర్చి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్. పి దివాకర్, ఏ ఎస్ ఐ దొర, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్, ఏఎన్ఎస్ పార్టీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-చింతూరు : దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం చింతూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సెంటర్లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అహ్మద్ అలి మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. పేదల అభివృద్ధి కోసం ప్రధాన ఇందిరాగాంధీ ప్రధాని ఇందిరాగాంధీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతి కార్యకర్త ఇందిరాగాంధీ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టీ యు సి ప్రెసిడెంట్ అక్బర్, ఎండి జవహర్,నరేష్, కన్నయ్య వెంకటేష్, ప్రసాద్, రవ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 1న ఉచిత మెగా దంత వైద్య శిబిరం



విశాలాంధ్ర-డుంబ్రిగుడ : పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఈనెల 1న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మండలంలోని పూలుగుడ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరు కూడా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్, మండల విద్యాశాఖ అధికారి 1 సుందర్రావు, విద్యాశాఖ అధికారి 2 గెన్ను పాల్గొంటున్నారని చెప్పారు.

పోలీస్ వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-జిమాడుగుల : శుక్రవారం మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జి మాడుగుల పోలీస్ వారి ఆధ్వర్యంలో కొవత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల ప్రాణత్యాగమే ఈరోజు శాంతి భద్రతలకు నిలయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షణ్ముఖరావు, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినయ్ గన్ మరియు సిఆర్పిఎఫ్, ఏపీఎస్పీ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వసూల్ వసూల్... పైసా వసూల్

- పాడేరు అక్రమ నిర్మాణాల్లో వసూళ్ళ రాజాల హవా..?
- పంచాయతీ, రెవెన్యూ, మీడియా, మీ వద్దకు రాకుండా అడ్డుకుంటాం..!!
- లక్షల్లో వసూళ్లకు తెగబడుతున్న రాజాలు..!!
- వసుళ్ళ రాజాలపై దృష్టి పెట్టని పోలీసు యంత్రాంగం

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో బినామీ పేర్లతో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకి జోరందుకుంటున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో "వసూల్ రాజాల" హవా ఎక్కువగా ఉందని, అధికారుల లంచగొండితనం, అనుమతులకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘనలు పెరిగిపోయాయని వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా, తెలంగాణ హైకోర్టు వంటి సంస్థలు ఈ సమస్యపై తీవ్రంగా స్పందించాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాల నుండి, లేదా వాటిపై చర్యలు తీసుకోకుండా ఉండటానికి అధికారులు డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు, పత్రిక విలేకరులు,ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని నివేదికలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితి వల్ల చట్టాలను పాటించకుండా కట్టడాలు చేపట్టడం పెరుగుతోంది, భవిష్యత్తులో గిరిజన అక్కులు చట్టాలకు ఇబ్బందులు తలెత్తుతాయి అని న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి.ఈ సమస్యపై కొందరు జిల్లా కలెక్టర్ వంటి అధికారులకు ఫిర్యాదులు కూడా చేశారని తెలుస్తోంది. మొత్తం మీద, అక్రమ నిర్మాణాల వల్ల కలిగే సమస్యలను పరిష్కరించడానికి, అధికారుల లంచగొండితనాన్ని అరికట్టడానికి వ్యవస్థాగతమైన మార్పులు అవసరమని గిరిజన మేధావులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. 1/70 భూ బదలాయింపు చట్టం అనేది గిరిజనుల భూములను గిరిజనేతరులకు బదిలీ చేయడాన్ని నిషేధిస్తుంది. 1959లో చేసిన భూ బదలాయింపు చట్టాన్ని 1970లో సవరించి ఈ చట్టంగా రూపొందించారు. ఇది గిరిజనులు, గిరిజన సహకార సంఘాలు తప్ప వేరేవారికి వారి స్థిరాస్తులను అమ్మడం, కొనడం లేదా బహుమతిగా ఇవ్వడం వంటి లావాదేవీలను నిషిద్ధం చేస్తుంది. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల భూ హక్కులను కాపాడటమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అయితే కొంతమంది అక్రమార్కులు గిరిజనులను బినామీ అవతారం ఎత్తించి వారిని కాసులు ఆశ చూపి బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు.అక్రమ నిర్మాణాల్లో వసూళ్ళ రాజాలు నిర్మాణదారుల వద్దకు వెళ్లి పంచాయతీ, రెవెన్యూ, మీడియా, మీ వద్దకు రాకుండా అడ్డుకుంటామని,లక్షల్లో వసూళ్లలకు తెగబడుతునరని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పాడేరు పంచాయతీ అధికారులు ఇష్టారాజ్యంగా అనుమాతులు జారీ చేయడమే బినామీ అక్రమ నిర్మాణదారులు చిలరేగిపోతున్నారని పబ్లిక్‌గా మాట్లాడుకుంటున్న పరిస్థితి పట్టణంలో నెలకొంది. పంచాయతీలో సామ్మొకడిది సోకొకడిది అన్న చందంగా తయారైందని పంచాయతీ ప్రజలనోటా గుసగుసలు వినిపిస్తున్నాయి. పంచాయితీ, తాసిల్దార్ కార్యాలయాల్లో ఒక పనికి ఒక రేటు అన్న చందంగా తయారయిందని పట్టణవాసులు ఆవేదనని వెల్లపుచ్చుతున్నారు. పట్టణంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం ఒకవైపు అవుతుంటే మరోవైపు గిరిజనేతరులు బినామీ పేర్లతో అక్రమ నిర్మాణాలు జోరందుకుంటున్నాయి. ఈ నిర్మాణంలో వసూల్ రాజాల కన్నులు పడి మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా దండుకుంటున్న పరిస్థితి నెలకొంది.వసుళ్ళ రాజాలపై పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టకపోవడం వలన వసులు రాజాల హవా కొనసాగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా వసూలు రాజాలపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని గిరిజన ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

ప్రోటోకాల్ పాటించని పదవులెందుకు....

- ప్రభుత్వ అధికారులలా కాకుండా పచ్చజెండా అధికారులగా పనిచేస్తున్నారు
- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ధ్వజం

విశాలాంధ్ర-సాలూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాబాసగా కొనసాగి అర్ధాంతరంగా ముగిసింది.ప్రజాప్రతినిధులైన సర్పంచ్ లు,ఎంపిటీసీల విషయం లో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా పసుపుజెండాకి కొమ్ముకాస్తున్నారంటూ వైకాపా మద్దతు దారులు అనగా తెదేపా మద్దతు దారులు అటువంటి పరిస్థితి లేదని,ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించాలని మంత్రి సంధ్యారాణి అధికారులకు కూడా ఆదేశించారని తెలిపారు. వైకాపా మద్దతు దారులు అధికారులు పసుపుజెండాకి కొమ్ము కాస్తున్నారనడం సబబు కాదని వారించారు. దీనితో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీనితో సభను ముగిస్తున్నట్లు ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి ప్రకటించారు.వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపిపి గరుగుబిల్లి రాములమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు ప్రగతిని వివరించారు.ముందుగా విద్యుత్ శాఖ ప్రగతిని ఏఈ నాగేశ్వరరావు వివరించారు. విద్యుత్ శాఖ అధికారుల పనితీరు అధ్వాన్నంగా ఉందని తోణాం సర్పంచ్ ఆదయ్య,తుండ సర్పంచ్ నూకయ్య, పారన్న వలస సర్పంచ్ లక్ష్మణ తదితరులు సభ దృష్టికి విద్యుత్ సమస్యలను తీసుకువచ్చారు. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు డామేజ్ ఉన్నాయని,విద్యుత్ వైర్లు చేతికి అందివచ్చేలా ఇంటి పైనుండి వెళుతున్నాయని,ట్రాన్సఫార్మర్ మార్పు తదితర సమస్యలను ఎన్ని పర్యాయాలు విద్యుత్ అధికారి దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ప్రాణనష్టం వాటిల్లిన తరువాత సరి చేస్తారా అంటూ సభ్యులు మండిపడ్డారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష ప్రగతిని వివరిస్తుండగా వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ కల్పించుకొని పంట నష్టపరిహారం కోసం ప్రశ్నించారు. పంట నష్టపరిహారం నమోదు సమయంలో సిబ్బంది ముఖాలు చూసుకొని నమోదు చేస్తున్నారని ఈ పద్ధతి సరైనది కాదని నష్టపోయిన ప్రతీరైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ, పంచాయతీరాజ్ శాఖ ప్రగతిని సంబంధిత అధికారి రామకృష్ణ,వరలక్ష్మి వివరిస్తుండగా సభ్యులు అడ్డుకున్నారు. ఎన్‌ఆర్‌జిఎస్ సిబ్బంది సర్పంచ్‌లకు విలువ ఇవ్వడం లేదని, తీర్మానాలు లేకుండా పనులు ప్రతిపాదిస్తున్నారని మండి పడ్డారు. ఇటువంటి ప్రగతిని వినాల్సిన అవసరం లేదని వైకాపా మద్దతు దారులు అన్నారు. అభివృద్ధి అక్కర్లేక పోతే అధికారులగా మీరేమి చెయ్యగలరని అధికారులకు వత్తాసు పలుకుతూ ఎఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ వాఖ్యలు చేశారు.దీనితో మావుడి సర్పంచ్ పీడిక సుదర్శనరావు సమస్యలను ప్రస్తావిస్తుంటే మధ్యలో మీరెందుకు కల్పించుకొని లేచి నిలబడుతున్నారంటూ ముఖి సూర్యనారాయణనను అనడంతో తిరిగి ఆయన స్థానంలో కూర్చున్నారు. అధికారులు పసుపుజెండాకి కొమ్ముకాస్తున్నారని వైకాపా మద్దతుదారులు అనగా, ఎఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ కల్పించుకొని పదేపదే అలా మాట్లాడటం సరికాదని సభ్యులను వారించారు. ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలని మంత్రి సంధ్యారాణి ఎప్పుడూ చెబుతూ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మండలంలో తవ్వేకొద్దీ ఉపాధి పథకం సోషల్ ఆడిట్‌లో బయటపడిన అవినీతి...

పాపమ్మవలస ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ చినలంకలం ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణకు ఆదేశించిన పిడి రామచంద్రరావు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని శుక్రవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బహిరంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లో సోషల్ ఆడిట్ టీమ్ అవినీతి ఆరోపణలను బహిరంగ సభలో చర్చించింది. ఉపాధి హామీ పథకంలో తవ్వే కొలది అవినీతి జరగడం స్పష్టంగా కనిపించింది. క్షేత్రస్థాయి సిబ్బంది బరితెగించి వారికి నచ్చినవిధముగా మస్టర్లువేసి వారిదేఇష్టారాజ్యంగా ప్రవర్తించినట్లు సామాజిక తనిఖీల్లో స్పష్టంగా బయటపడింది.చాలా గ్రామాల్లో రాజకీయ నేతల అండదండలతో ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సిబ్బంది బరితెగించి వారు ఆడినదే ఆట పాడినదే పాట అన్న రీతిలో ఉపాధి హామీ పథకాన్ని మలిచారు. అధికారుల పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగానే ఉన్నట్లు సామాజిక తనిఖీలో తెలిసింది. చాలా గ్రామాల్లో పనులు జరగకుండా, మస్టర్లు లేకుండా చెల్లింపులు చేసినట్లు, దూరప్రాంతాల్లో ఉన్న వారికి కూడా మస్టర్లు వేసి డబ్బులు స్వాహా చేసినట్లు స్పష్టంగా తెలిసింది. శుక్రవారం జరిగిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రరావు, ఏపిడి పాండ్రంకి త్రివిక్రమరావులు పాల్గొని సోషల్ ఆడిట్ బహిరంగ సమావేశాన్ని నిర్వహించారు. గతఏడాది చినఅంకులం గ్రామంలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు జరిగాయని పత్రికల్లో రావడం, గ్రామస్తులు ధర్నాలు చేయడం, గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ ను నిలదీసినప్పటికీ యధావిధిగా అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీలో వెల్లడైనది. శుక్రవారం నాడు గ్రామస్తులంతా సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫిర్యాదు చేయగా దీనిపై ఏపిడి చేత విచారణకు ఆదేశిస్తున్నట్లు పీడీ తెలిపారు. పాపమ్మవలస గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి ఎక్కువగా ఉండడంతో అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పిడి ప్రకటించారు. చాలా గ్రామాల్లో దొంగ మస్టర్లు నమోదు పెద్ద ఎత్తున జరిగినట్లు సామాజిక తనిఖీలో సోషల్ ఆడిట్ బృందం తెలిసింది. ఏదేమైనా సామాజిక తనిఖీలో పలు గ్రామాల్లో అవినీతి జరిగినట్లు స్పష్టం కావడంతో క్షేత్రస్థాయి సిబ్బందికి అపరాదరుసం పిడి వేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుగుణాకర రావు, ఎంపీపీ బలగ రవణమ్మ, జడ్పీటిసి మామిడి బాబ్జి, ఏపీఓ బాలకృష్ణ, జెఈ సోమేశ్వరరావులు, టెక్నికల్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

జిల్లా సాధన కోసం రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండను జిల్లాగా మార్పు చేసినంతవరకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని పాలకొండ పట్టణవాసులు అభిప్రాయపడ్డారు పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శ్రీ కోటదుర్గ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రిలే నిరాహార దీక్ష శిబిరం ప్రారంభించారు పట్టణానికి చెందిన పలు సంఘాల నాయకులు రాజకీయ పక్ష నాయకులు విద్యావంతులు నగర పంచాయతీ కౌన్సిలర్స్ సంఘీభావం ప్రకటించారు ఈ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా సాధన సమితి అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ జిల్లా సాధన కోసం రాజకీయాలకు అతీతంగా పోరాటం సాగిస్తున్నామని తెలిపారు ఇప్పటికే రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులను ఎమ్మెల్సీలను కలిసి వినతి పత్రాలను అందించినట్లు తెలిపారు సైతం జిల్లా సాధన కోసం తమ వంతు సహకారం అందిస్తారని భరోసా ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు జిల్లా ఏర్పాటు కాని పక్షంలో పాత శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పాలకొండ నియోజకవర్గాన్ని కలపాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు మొదటిరోజు దీక్ష శిబిరానికి కార్మిక కర్షకులు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయని తెలిపారు శిబిరాన్ని సందర్శించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి మాట్లాడుతూ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి ఈ అంశాన్ని తీసుకొని వెళ్ళినట్లు తెలిపారు ప్రజా అభిప్రాయాలను రాజకీయ నాయకులు గానీ ప్రతి ఒక్కరూ గౌరవించి వారి మనో భావాల మేరకే నిర్ణయం ఉంటుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు మొదటి రోజు దీక్షలు సాధన సమితి గౌరవ అధ్యక్షుడు కనపాక చౌదరి నాయుడు రైతు సంఘం నాయకుడు నారు జనార్దన్ రావు సాధన సమితి ట్రెజరర్ సబ్బ నానాజీ పైల అక్కల నాయుడు విద్యావేత్త బొత్స రవణ,ఉల్లంకుల గురునాయుడు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు నగర పంచాయతీ కౌన్సిలర్లు వెలమల మన్మధరావు కడగల వెంకటరమణ తుమ్మగుంట శంకర్రావు కోడెం విజయకుమార్ కిల్లారి మోహన్రావు మాజీ కౌన్సిలర్ గుమ్మిడి సింహాద్రి మాజీ కోటదుర్గ చైర్మన్ సాసపు సర్వారావు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు సాధన సమితి నాయకులు రుంకు రామకృష్ణ వెన్నపు వెంకటరమణ వండాన కూర్మారావు పాలవలస రామినాయుడు బీసీ నాయుడు జడ్డు బాలరాజు వైసిపి నాయకులు గువ్వల రమేష్ బాబు ప్రముఖ వ్యాపారవేత్తలు నందాన సుధాకర్ శిల్లా బ్రహ్మాజీ మహిళా నాయకురాలు బుడితి భారతి లోకనాథ్ చౌదరి అల్లెన శ్రీనివాసరావు గురుబిల్లి అప్పలనాయుడు స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆంధ్రజ్యోతి సత్యం నాయుడు దుప్పాడ గణేష కరణం వరహాల నాయుడు విశ్రాంతి ఉద్యోగుల సంఘ నాయకుడు కె.వి రమణమూర్తి భాసూరు కాంతారావు పాలకొండ పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి సంఘీభావం తెలిపారు.

టెట్ నుంచి మినహాయింపును ఇవ్వాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : రెగ్యులర్ ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి విద్యాహక్కుచట్టంలో సవరణలు తీసుకువచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కోరాలని, అదేవిధంగా సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రివ్యూ పిటిషన్ వేయాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పార్వతిపురం మన్యం జిల్లా తరపున జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ పి కూర్మినాయుడు, ఫ్యాప్టో జిల్లా కో చైర్మన్ మరియు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు యు. గోవింద నాయుడు, యు టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె భాస్కరరావు, , జిల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్ బి నర్సింగరావు యు.టీఎఫ్ జిల్లా కార్యదర్శి కే. మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు

మామ్ముళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు

విశాలాంధ్ర-కొమరాడ : ప్రతి గ్రామంలో రెండు మూడు బెల్ట్ షాపులు ఉన్నప్పటికీ కనీసం ఎక్స్చేంజ్ అధికారులు పర్యవేక్షణ లేదు కాబట్టి అధికారులు మామూలు మత్తులో ఉన్నారు తప్ప బెల్ట్ షాపులు నిషేధించే అధికారులకు లేదు మామూలు మచ్చులు మొలుగుతున్నా ఉన్నంత అధికారులు కూడా పరిశీలించిన దాఖలు లేవు ఎలా విడ్డూరం చూస్తే మామూలు మత్తులో ఎంత ఉన్నారో తెలుస్తుంది గ్రామాల్లో ఇష్ట సారంగా బెల్ట్ షాపులు మమజ్జో అమ్మకాలు జరుగుతున్నప్పటి మద్యం అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఇటు ఎక్స్చేంజ్ శాఖ అధికారులు అటు పోలీస్ శాఖ అధికారులు కనీసం స్పందికపోవడం చాలా దారుణమని ప్రతిరోజు కష్టపడి వచ్చే మద్యం సేవించే వ్యక్తి నుంచి గ్రామాల్లో బెల్ట్ షాపులు మధ్య మద్యం కునే వినియోగదారుల నుంచి సుమారు 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు మండలంలో ప్రతి గ్రామంలో చూచి చూస్తున్నట్లుగా ఎవరిస్తున్న అధికారులు ఇల్లంతా మామూలు మత్తులో ఉన్నారో ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్న ఇప్పటికైనా జిల్లా ఉన్నాం శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్మూలలు చేయాలని గ్రామాల్లో ప్రజలు కోరుతున్నారు.

అన్నవరం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలంటూ వినతి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని అన్నవరం ఉమ్మడివరం మధ్య గల వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని మండల తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఐటిడిఏ పిఓ ను కలసి వినతిపత్రం. సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేని కారణంగా రైతులు, ప్రజలు చదువుకునే విద్యార్థులు, మండల కేంద్రానికి వచ్చిపోయే ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందనీ, త్వరగా అన్నవరం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ , కూనవరం మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, కూనవరం మాజీ ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, శ్రీరామ గిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, నీయోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు అకోజు భాగ్య లక్ష్మి, బోదేబోయిన సురేష్ రావు, బూత్ కన్వీనర్ ఆకోజు రంగా చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం : సీఐ శ్రీనివాసరావు



విశాలాంధ్ర-కొయ్యూరు : దేశాన్ని ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏక్తా దివాస్ యూనిట్ రన్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ సముదాయం నుండి గుడ్లపల్లి జంక్షన్ వరకు యూనిట్ రన్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వతంత్ర పోరాటంలో ప్రజలందరినీ ఏకం చేసే విధంగా కృషి చేసిన పటేల్ సేవలను కొనియాడి వివరించారు. ముఖ్యంగా యువత ఐక్యత సమగ్రత ప్రజాసేవల ప్రేరణను పటేల్ జీవితం నుండి నేర్చుకోవాలని సూచించారు. సామాజిక సామరస్యం జాతీయ భద్రత కాపాడుకోవడంలో సామూహిక కృషి ఎంత విలువైనదో వివరించారు. యూనిట్ రన్ కార్యక్రమంలో కొయ్యూరు, మంప ఎస్సైలు కిషోర్ వర్మ, శంకర్రావు, కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసులు అమరవీరుల త్యాగాలను మరువలేం

- పరుగు పందెం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న యువత, పోలీస్ సిబ్బంది
- ఎస్ఐ డి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-అనంతగిరి : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమర వీరులను త్యాగాలను మరువలేమని, స్థానిక ఎస్ఐ. డి. శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కొత్తవలస వరకు పరుగు పందెంలో పోటీలను నిర్వహించారు. పరుగుపందెం పోటీల్లో యువత, పోలీస్ సిబ్బందితో పాటుగా ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొని, ఉత్సాహం చూపించారు. సాయింత్రం మండల కేంద్రంలోని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అమరులైన పోలీసులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజాం నాయుడు, కానిస్టేబుల్ గిరి, వైకుంఠం, దొంబు, రాజేంద్ర, కృష్ణ మూర్తి, స్థానికులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలించి సూచనలు చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-పాలకొండ : మొంతా తుఫాన్ కారణంగా ఈ రెండు రోజులు కుర్సిన అధిక వర్షాలకు వెలగవాడ మరియు పి.ఆర్.రాజుపేట తదితర గ్రామాలలో వరి నీటి ముంపుకు గురయ్యాయి శుక్రవారం ఈ గ్రామాలలో శాస్త్రవేత్తలు పర్యటనలు చేశారు ఈ సందర్భంగా వారు వరి కంకులను క్షుణ్ణంగా పరిశీలన చేసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు గిజ కట్టే దశ నుండి గట్టిపడిన దశ లో ఉంటే చేను బలహీన పడి పొట్టకుల్లు తెగులు ఆశించే పరిస్థితులు ఉన్నాయి. కనుక నీరు పోయిన తరువాత ఎకరానికి 2కేజి ల పొటాసియం నైట్రేట్ (మల్టీ కే) మరియు 200మి. లీ ప్రోపికొనజోల్ 200లీటర్ల నీటికి కలిపి పిచికారి చేస్తే నష్ట శాతాన్ని తగ్గించుకోవచ్చు అని వ్యవసాయ పరిశోధనా స్థానం సీతంపేట సీనియర్ విస్తరణ శాస్త్రవేత్త డా.పి. వెంకట రావు తెలిపారు. మృత్తిక శాస్త్రవేత్త పి.సౌజన్య మాట్లాడుతూ దీర్ఘ కాలిక రకాలకు అదనపు పోషకాలను అందించాలి అనగా యూరియా 15కేజీలు మరియు పొటాష్ 10కేజీలను వేస్తే దిగబడి తగ్గకుండా ఉంటుంది అని చెప్పారు.వ్యవసాయ పరిశోధనా స్థానం ఆమదాలవలస సస్య పోషణ శాస్త్రవేత్త బి.జ్యోతిబసు మాట్లాడుతూ స్వల్పకాలిక రకాలు మరియు ముందుగా వేసిన సాంభమసురి చేను పై మొలక రావటం గమనించాము మొలక శాతం తగ్గించటానికి 5శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని అన్నారు. అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాద రావు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వాగులు, కాలువలు పొంగే ప్రమాదం ఉంది

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఐటిడిఏ పిఓ స్మరణ్ రాజ్

విశాలాంధ్ర-దేవీపట్నం : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాలు కురిసి వాగులు వంకలు పొంగే ప్రమాదం ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరం మండలంలోని విరిసిన పల్లి, దేవి పట్టణం మండలంలోని ఇందుకూరు, ఇందుకూరుపేట, పెద్ద బీంపల్లి, లోతుపాలెం, చాపరాయిపల్లి గ్రామాలలో ప్రాజెక్ట్ అధికారి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో మెంథా తుఫాను కారణంగా తీరం దాటే సమయంలో ఈదురు గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు పొంగే ప్రమాదం ఉన్నందున వంతెనలు, కల్వట్లు ఏ విధంగా ఉన్నవి ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ తుఫాను వలన భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఎక్కడైనా తుపాను వలన బాధపడుతున్నవారు ఐటీడీఏ కంట్రోల్ రూమ్కి 08864-242114కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన అన్నారు. ఈమండలంలో తుఫాను వలన అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నది లేనిది ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. అదేవిధంగా స్పెషల్ మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. తుపాను తగ్గేవరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట తాసిల్దార్ కే.సత్యనారాయణ, ఎంపీడీవో సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ బలుసు పాపారావు మృతికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ సంతాపం

విశాలాంధ్ర-ఎటపాక : కామ్రేడ్ బలుసు పాపారావు మృతికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ గారు సంతాపం తెలిపారు. పాపారావు ఎన్నో ఏళ్ళ నుండి సీపీఐ పార్టీకి ఎన్నో సేవలు అందించారని, అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజుతో ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారని, ఆయన అను నిత్యం, తుది శ్వాస వరకు సీపీఐ పార్టీలో నే కొనసాగారన్నారు. ఆయన మన మద్య లేకపోవడం బాధాకరమని తెలిపారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-హుకుంపేట : మొంథా తుఫాను కారణంగా మండలంలోని గడికించుమండ, హుకుంపేటలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి డిజిపిఓ కెపి చంద్ర శేఖర్ సందర్శించి నిత్యవసర సరుకులు 25 కేజీలు బియ్యం, మంచినూనె ఒక కేజీ, పంచదార కేజీ, కంది పప్పు కేజీ, ఉల్లిపాయలు కేజీ, బంగాళదుంపలు కేజీ, బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పునరా వాస కేంద్రాల్లో ఉన్న వారందరికీ ఉదయం అల్పాహారం, మధ్యా హ్నం భోజనం, సాయంత్రం భోజ నం పెట్టడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆయ న అన్నారు. తుఫాన్ లో నష్టపోయి న వారందరికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నష్ట పరిహారాన్ని జమ చేయడం జరుగుతుందని దీన్ని బాధితులు వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దా ర్ వి శ్రీనివాసరావు, ఎంపీడీవో టి రమాదేవి, ఆర్ఐ, విఆర్వో, స్థానిక సర్పంచ్ విశ్వరమ్మ, సెక్రెటరీ, సచివాలసిబ్బంది, వీఆర్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా క్రీడా ప్రాధికారిత అధికారి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాకు కొత్తగా నియమితులైన క్రీడా ప్రాధికారిత అధికారి కె. శ్రీధర్ పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్రను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు సూచించారు. గ్రామస్థాయి నుండి క్రీడా పోటీలను నిర్వహించేలా చూడాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులు జిల్లాలో ఉన్నారని, వారికి సరైన మార్గదర్శి లేక వారి ప్రతిభను గ్రామ స్థాయిలోనే ప్రదర్శిస్తున్నారని అలాంటి వారిని వెతికి పట్టుకుని జాతీయ స్థాయిలో పతకాలు తీసులువచ్చేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మంతిని వాసుదేవరావు నాయుడు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతిరావులు పాల్గొన్నారు.

దేశ సమైఖ్యతకు ప్రజలు కలసి రావాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్‌బాబు

విశాలాంధ్ర-చింతపల్లి : దేశ సమైఖ్యతకు ప్రజలు కలసి రావాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా అక్టోబర్ 31న జరుపుకునే జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీసులు శుక్రవారం చింతపల్లిలో 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా సూచనల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు ఆధ్వర్యంలో సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాత బస్టాండ్ కూడలి నుంచి టీ జంక్షన్ వరకు రన్నింగ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ వినోద్ బాబు మాట్లాడుతూ దేశ సమైఖ్యత కోసం ఉక్కుమనిషి. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రజలందరూ సమైక్యంగా ముందుకు సాగాలనే నినాదంతో 5కేరన్ నిర్వహించడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు వి. వెంకటేశ్వరరావు, ఎం. వెంకట రమణ సహా సివిల్, సిఆర్పిఎఫ్, ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల సమర శంఖారావం పూరించిన ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కేదారిపురం గ్రామంలో శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే గౌరవ తోయక జగదీశ్వరి స్థానిక ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల కోసం మండల స్థాయి క్యాడర్ మొత్తం కుడా సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటి నుండే ప్రజల్లోకి కూటమి నాయకులు వెళ్లాలని కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. మూడు పార్టీలైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల యొక్క నాయకులు, కార్యకర్తలు అందరు కూడా సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. మనం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియజేయాలని, ముఖ్యంగా సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్ గురించి విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీ క్యాడరు స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలని అన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీ కేంద్రంలో మన కూటమి అభ్యర్థులు గెలిచే విధంగా కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టి మెర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కద్రక అప్పలస్వామి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, డుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, నాయకులు వెంకట్రావు, బుజ్జేశ్వరరావు, రామకృష్ణ, రామారావు, చిన్న, ప్రసాద్, దామోదర్, రామారావు, రాజు, కొండలరావు, వెంకట్రావు, సాంబమూర్తి, కామేష్, జయంత్, గుంజన్న, దాసు, ధర్మ, హితీష్, రాజు, మనోహర్, నాగమణి, కళావతి, శాంతి కుమారి, కోటి, సోమారావు, మురళి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛా జీవితం..

విశాలాంధ్ర-కురుపాం : శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితమే నేడు గిరిజనులు స్వేచ్ఛాజీవనం అని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథ రావు అన్నారు. శుక్రవారం కామ్రేడ్ కోరన్న ,మంగన్న వర్ధంతి సందర్భంగా కోరన్న స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతాంగం పెత్తందారీ, భూస్వాములు చేతులు లో దోపిడీకి గురైన సందర్భంగా మొదలైన శ్రీకాకుళ సాయుధ పోరాటం గిరిజన ప్రాంతాల్లో అమాయక ఆదివాసీలలో చైతన్యం నింపి దోపిడీ ,దౌర్జన్యం లపై పోరాడేందుకు సమాయత్తం చేసిందని అన్నారు. ఫలితంగా కక్ష కట్టిన భూస్వాములు కోరన్న మంగన్న లపై కాల్పులు జరుపగా ప్రాణాలు కోల్పోయిన వీరు చిరస్థాయిగా అమర వీరులయ్యారని అన్నారు. నాటి పోరాటం ఫలితంగా నేడు సంక్షేమ పథకాలు ,రాయితీలు ,స్వేచ్ఛా జీవనం అన్నారు. ప్రతీఒక్క రు సమస్యలపై పోరాటం చేసే గుణం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమం, జిల్లా కార్యవర్గ సభ్యులు:కుండంగి లింగరాజు, కూరంగి గోపి నాయుడు,కురుపాం మండల కార్యదర్శి: మండంగి సింగన్న, గుమ్మలక్షిమిపురం మండల కార్యదర్శి:పువ్వల ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు:మండంగి రాజేష్,మండంగి సుశీల మరియు అద్వానంగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. కో ఆపరేటివ్ సంఘంల స్టాఫ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సాంకేతిక సహాయకులు, హెల్పర్స్, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామరెవిన్యూ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారుమండల వ్యవసాయ అధికారి ఎస్.అవినాష్, డిప్యూటీ తహసీల్దార్ ఉమామహేశ్వర రావులతో పాటు సివిల్ సప్లైస్ శాఖ అధికారులు లావణ్య, ప్రశాంతిలుశిక్షణ అందించారు. శిక్షణా కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు నాణ్యత ప్రమ్మాణాలు, కొనుగోలు ప్రక్రియలో పాటించాల్సిన జాగ్రత్తలు, విధి నిర్వహణ విధానాలపై సమగ్రమైన సూచనలు వివరించారు. రైతులనుండి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు నాణ్యతను ఎలా పరీక్షించాలి, రికార్డుల నిర్వహణ ఎలా చేయాలన్న అంశాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల ప్రకారం గ్రేడ్ ధాన్యానికి రూ.2,389 ప్రతి క్వింటాల్ మరియు కామన్ రకం ధాన్యానికి రూ.2,369 ప్రతి క్వింటాల్ చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గొనె సంచుల కొరకు ఒక్కో 40 కిలోల సంచికి రూ.4.74 చెల్లించడం జరుగుతుంది. హమాలీ చార్జీలుగా ప్రతి క్వింటాల్‌కు రూ.22 చెల్లింపు ఉంటుందన్నారు.ధాన్యం కొనుగోలులో నాణ్యతను నిర్ధారించుకోవడం చాలా కీలకం. తేమశాతం 17 శాతంకన్నా తక్కువ ఉండాలని, చెత్తతాలు, రాళ్లు, ఇసుక వంటివి 1శాతం కన్నా తక్కువ స్థాయిలో ఉండాలన్నారు.చెడిపోయిన, రంగు మారిన, మొలకత్తిన గింజలు 5 శాతం కన్నా తక్కువ ఉండాలని తెలిపారు.ఈప్రమాణాలకు అనుగుణంగా లేని ధాన్యాన్ని తిరస్కరించాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సిబ్బంది ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తిగా సిద్ధమయ్యారు. రైతుల ప్రయోజనాల కోసం మరియు నాణ్యమైన ధాన్యం సేకరణ కోసం ఈ శిక్షణ చాలా ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

గతంలో ప్రతిపాదించినట్లుగా లంబసింగి-సీలేరు వరకు పర్యాటకంగా అభివృద్ధి చేయాలి



విశాలాంధ్ర-సీలేరు : గిరిజన ప్రాంతంలో పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వలన వెనుకబడి పోయిన చింతపల్లి,గూడెం కొత్తవీధి, కొయ్యూరు, వై.రామవరం మండలాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాసు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నాలుగు మండలాల్లో పర్యాటకంగా ఎన్నో ప్రదేశాలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వలన ఈ ప్రాంతం పర్యాటకంగా వెనుకబడిందని అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో అప్పటి కేంద్ర మంత్రిగా చిరంజీవి ఉన్నప్పుడు లంబసింగి నుంచి సీలేరు వరకు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినప్పటికీ ఆ ప్రతిపాదనలు అమలు చేయలేదన్నారు. అదేవిధంగా చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతం, గూడెం కొత్తవీధి మండలం సప్పర్ల రైన్ గేజ్, దారాలమ్మ తల్లి దేవాలయం, వాటర్ ఫాల్స్, ఐస్ గెడ్డ, సీలేరు జల విద్యుత్ కేంద్రం, డామ్, వై.రామవరం మండలం డొంకరాయి జల విద్యుత్తు కేంద్రం, డామ్, పొల్లూరు వాటర్ ఫాల్స్, మోతుగూడెం జల విద్యుత్తు కేంద్రం. ఇలా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం మీద అధికారులు దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమని అన్నారు అటు అరకు, లంబసింగి ప్రాంతాలు పర్యాటకంగా ఏవిధంగా అభివృద్ధి చేశారో. లంబసింగి నుండి మోతుగూడెం జల విద్యుత్ కేంద్రం వరకు పర్యటక కేంద్రాలుగా అభివృద్ధి చేసినట్లయితే గిరిజన ప్రాంతం మరింత అభివఅద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివఅద్ధి చేయాలని అన్నారు.

సీలేరులో రన్ ఫర్ యూనిటీ సద్భావన ర్యాలీ

విశాలాంధ్ర-సీలేరు : ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సీలేరులో రాష్ట్రీయ ఏక్తా దివస్ రన్ ఫర్ యూనిటీ సద్భావన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎండి.యాసిన్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశానికి స్వతంత్రం ఇస్తూనే పాకిస్తాన్ పేరిట మన దేశాన్ని ముక్కలు చేసి వెళ్లిపోయారని, అంతేకాదు దేశంలోని 552 స్వదేశీ సంస్థానాల భవిష్యత్‌ను తేల్చకుంటా వారిని భారతదేశంలో ఉంటారో, పాకిస్తాన్‌లో చేరుతారో, స్వతంత్రంగా ఉంటారో మీరే తేల్చుకోండనే ఉచిత సలహాను సంస్థానలకు ఇచ్చి మరీ వెళ్లిపోయారని చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో భారత దేశ తొలి హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టి తక్షణ కర్తవ్యంగా అందరు సంస్థానా దిశలకు నచ్చచెప్పి భారతదేశంలో విలీనానికి ఒప్పించిన గొప్ప వ్యక్తి వల్లభాయ్ పటేల్ అన్నారు. మొండికేసిన హైదరాబాద్ సంస్థానంపై సైనిక చర్య చేపట్టి నిజాం నవాబు మెడలు వంచిన గొప్ప మనిషి అని, ఈరోజు భారతదేశాన్ని ఇంతటి సమగ్ర రూపంలో చూడగలుగుతున్నామంటే అందుకు కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్

స్ఫూర్తితో ఈ దేశ ప్రజలు ఈ దేశ భద్రతకు ఈ దేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.